వాషింగ్టన్ తెలుగు సమితి

# తెలుగు వాణి

## శ్రీ మన్మథ నామ సంవత్సర

## ఉగాది సంచిక - 2015





ప్రకృతి అందాలు పురులువిప్పి తరులలో గిరులలో ఝురులలో క్రొత్తందాలు

సంతరించుకొని,

వసంతకోయిల కుహు-కుహూ రాగాలతో ప్రకృతి పులకరింపగ తెలుగింట ఇంటింటా

నూతనోత్సాహాలతో, ఆచరించే ఆనందమయ పర్వదినము అదే

మన్మధ నామ  సంవత్సరోదయం!

శ్రీరామ వసంతనవరాత్రుల శుభప్రారంభోదయం  శ్రీసీతారామకళ్యాణోత్సవ ఆగమన

హృద్యానందం

నాట్య గాన ప్రవచనల భక్తిపారవశ్యం!

తీపి-వగరుల మిళితసేవనం,స్ఫురింపజేస్తోంది జీవన సుఖ-దుఃఖాల సమన్వయం.

ఆశలెగిరిపడుతున్నాయి తీయని రససేవనానికి,

ఇంతలోనే దిగులు పుడుతోంది వీయనున్న వడగాడ్పుల ప్రభావానికి.

ఇదేనేమో ప్రకృతివైపరీత్యం - జీవన సౌరభం.

ఆ సీతారాముల కరుణాకటాక్ష వీక్షణములతో కావాలీ ఉగాది

సర్వమానవ శ్రేయస్సుకి నాంది

సర్వజన సౌహార్ద్రత్వానికి వెలుగుబాట

తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకి పెట్టనికోట

ఈ మన్మధ నామ సంవత్సరోదయ శుభవేళ.



# వాషింగ్టన్ తెలుగు సమితి



శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం

ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే

**సంపాదకురాలు**

**అను గోపాళం**

Literary@watsweb.org

**అస్వీకారములు** -

తెలుగు వాణిలో ప్రచురితమైనవన్నియును కూడా రచయితల స్వంత అభిప్రాయాలు. వాట్స్ చే ఎటువంటి బాధ్యత తీసుకొనబడదు.

**ప్రచురణ**

**షకీబ్**

ఎంతో ఉత్సాహంతో మీ ఆలోచనల్ని, అంతరంగాల్ని, అనుభవాలని అందరితో పంచుకున్న తెలుగు సదస్యులకి వాషింగ్టన్ తెలుగు సమితి తరుపున కృతజ్ఞతలు . WATS తన పరిధి మేర అందరి రచనలు ప్రచురించ ప్రయత్నం చేసినది. ఉద్దేశ్యపూర్వకముగా ఏదియును తీసివేయుట జరుగలేదు.

## ఈ సంచికలో...

1. వాట్స్ కార్యవర్గం - 4-7
2. తెలుగు బడి - 8
3. సంకీర్తనం - 9
4. సేవ - 10
5. అంతరంగం.. నా ఆత్మనివేదన - 11
6. పదబంధం సమాధానాలు, కిడ్స్ కార్నర్ - 13
7. బాలవిహారి - 14-17
8. మహిళలూ మహరాణులూ - 18-19
9. వ్యాపార ప్రకటనలు – 20-21
10. యువ తరంగాలు, ఉగాది కవిత- 22-24
11. క్లారిటీ భార్య క్వాలిటీ సర్వెంటు - 25-27
12. కంప్యూటర్ యే జండర్ - 28
13. గృహ వైద్యం - 28
14. కూనలమ్మ పదాలు - 29
15. మిణుగురులతో నా ప్రయాణం - 30-31
16. దేశీ సూషీ కమామూషీ. - 32-33
17. రాశి ఫలాలు - 34-36
18. ఈమెయిల్ పొరపాటు - 37
19. వ్యాపార ప్రకటనలు - 38
20. 2014 తీపి జ్ఞాపకాలు - 39

# అధ్యక్షుని మాట



**వంశీ కంచరకుంట్ల**

**(గౌరవ అధ్యక్షులు)**

దరహాస చంద్రికల్ దండిగా పండించి
మనసులు దోచెడి మాన్యవరుడు.
బాల మందిరమున భవ్యమౌ సేవలన్
నిరతమందించెడి నిర్మలుండు.
తెలుగు తేజంబును దిశలు దాటించగా
సంకల్పమును బూను సన్నుతుండు
వంశీకృష్ణుడిపుడు పరమ సంతృప్తితో
చేదోడుగా నిలిచి చెలువుమీర.
అధ్యక్ష పదవికి అందమున్ చేకూర్చె,
నడుము బిగించుచు నిండుహృదిని.

ప్రియమైన వాషింగ్టన్ తెలుగు కుటుంబ సభ్యులకు,ముందుగా, శ్రీ మన్మధ నామ సంవత్సర శుభాకాంక్షలు!

తెలుగు జాతి మనది, నిండుగ వెలుగు జాతి మనది అనుకుంటూ ఏ దేశమేగినా, ఎన్ని ఖండాలు దాటినా, మనందరినీ కలిపి ఉంచే తల్లి తేట తెలుగు భాషామతల్లి. ఆ తల్లి బిడ్డలమైన మనందరినీ మన వాషింగ్టన్ తెలుగు సమితి తన తెలుగు బంధువులుగానేభావిస్తుంది. అదే బంధుత్వాన్ని నిలబెట్టుకుంటూ, మనం అనుభవించిన సొంతింటి సంస్కృతి సాంప్రదాయాలను, ఆ భాషలోని మమకారాన్ని, మాధుర్యాన్ని మన తరువాయి తరాలకు అందించటమే వాషింగ్టన్ తెలుగు సమితి ప్రధాన లక్ష్యం.

కొన్ని యేళ్లుగా నా ముందు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు మరియు ఎంతో మంది పెద్దలు ఇదే ఆశయంతో ఈ సంస్థను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దారు. మారుతున్న అభిరుచులకనుగుణంగా ఉంటూ, సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ ఎప్పటికప్పుడు మీ అంచనాలు అందుకుంటూ మన ఈ సంస్థ దిన దిన ప్రవర్ధమానం చెందింది. మన చుట్టూ ఎంతో మంది తెలుగు భాషాభిమానులు వారికి తోచిన రీతిలో మన సంస్కృతి పై అవగాహనను గౌరవాన్ని పెంచే ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. దేశం కాని దేశంలో మన ఉనికిని కాపాడుకుంటూ పర సంస్కృతిలో మమేకమవుతు మనం సాధిస్తున్న ఈ ప్రగతి ఖచ్చితంగా అభినందనీయం.

ప్రతి యేడులానే ఈ సారి తెలుగు సమితి కార్యవర్గం పైన పేర్కొన్న ఆశయంతో ఎన్నో ఆలోచనలతో ముందడుగు వేశాము. కొన్ని అంశాలను ప్రాధామ్యాలుగా గుర్తించటం జరిగింది. ముఖ్యముగా మీకు చెప్పవలిసినది “సేవ” గురించి. సేవ - వాషింగ్టన్ తెలుగు సమితి యొక్క మరియొక విభాగము. ఎంతో మంది మన వారు న్యాయ, పౌర, అధికార, అనధికార మరియు ఇంకా ఎన్నో విషయములలో ఇబ్బందులు ఇక్కడ ఎదుర్కోవటం మనకు తెలిసిందే! “సేవ” లో భాగముగా ఈ సారి ఎంతో మంది మన తెలుగు వారికి అండగా నిలబడి ఆర్థికముగానే కాక మాట సహాయము కూడా చేయటం జరిగింది. మీరు “సేవ”లో భాగస్వాములు కావాలంటే మమ్మల్ని సంప్రదించండి. అదే విధముగా మీకు ఏ విధముగా నైనా మేము సహాయ పడగలిగితే మాకు తెలియ పరచండి.

మిగితా వివరాల్లోకి వస్తే మన పిల్లలకు ఈ సారి మన పండగ సంబరాల్లో పెద్ద పీట వేయటం, కార్యక్రమములను అందరూ మెచ్చుకొనే విధముగా నిర్వర్తించటం, తెలుగు బడి, సంకీర్తనలను మరొక మెట్టు ఎక్కించటం తక్కిన ప్రాధాన్యాలు. ఇవన్నీ మీ అందరి సహకారాలు లేనిదే సాధ్యాలు కావు. మీరే మా పెట్టుబడి. స్వచ్ఛందంగా ముందుకొచ్చి ప్రతి కార్యక్రమమును విజయవంతం చేయటమే కాక, వీలున్నన్ని విధాలుగా తోడ్పాటును మీరు అందించటమే మా విజయ రహస్యం. ఇంకా ఎన్నో సంతోష దాయక క్షణాలు మీతో పాటు వాషింగ్టన్ తెలుగు సమితి జరుపుకోవాలని ఆశిస్తూ ....

మీ

వంశీ కంచరకుంట్ల

# ఉపాధ్యక్షుని మాట



**భాస్కర్ గంగిపాముల**

**(గౌరవ ఉపాధ్యక్షులు)**

పనులు సాగునెపుడు
పరిపూర్ణతనుగూర్చి,
ఆటంకమే లేక యలరయు .
సాయీశు మదినిల్పి సాగగా జనులెల్ల,
అనుచు మదిని తలచు ఆర్యుడైన
భాస్కరుడీనాడు భవ్యమౌ రీతిగా
తెలుగు సమితిలోన తేజమలర,
తనివితీర నిలిచె తానుపాధ్యక్షుడై
సభ్యబృందంబెల్ల సంస్తుతించ!

సియాటెల్ తెలుగు బంధువులందరికి నా హృదయపూర్వక మన్మధ నామ సంవత్సర శుభాకాంక్షలు. ఈ తెలుగు సంవత్సరాది నాడు మీకెల్లరకు ఆ సర్వేశ్వరుడు సకల ఆశీస్సులు అందివ్వాలని మా వాషింగ్టన్ తెలుగు సమితి కార్యవర్గం తరపున కోరుకొంటున్నాను. ఈ సందర్భముగా వాట్స్ ఉపాధ్యక్షుడిగా మీకు సేవ చేసుకొనే అవకాశాన్ని నాకు అందించినందుకు మీ అందరికీ నా ధన్యవాదాలు. మా కార్యవర్గం తరపున మేము ఈ కొత్త సంవత్సరం అనుకొన్న (కొంటున్న ) కొన్ని విషయాలు మీ ముందుకు తీసుకు వద్దామని భావిస్తున్నాను.

గడచిన రెండు సంవత్సరములలో మేము గుర్తిస్తున్న అతి పెద్ద విషయం - మన తెలుగు వారి సంఖ్య గణనీయముగా వృద్ధి చెందటం. ఇది ఎంతో ఆనందించదగిన విషయము. అందుకు తగిన రీతిలో మన సంస్థను తీర్చిదిద్దటమే మా ప్రధాన లక్ష్యం. ఇందుకు ఉదాహరణలుగా ఈ సంవత్సరపు సక్రాంతిని మీకు ఉదహరిస్తాను. ఇప్పటివరకు మన సమితి వారు నిర్వహించిన ఏ కార్యక్రమము చూడనట్లుగా సుమారు 1000 మంది తెలుగు వీక్షకులు, ప్రేక్షకులు మరియు అభిమానులు కలసుకొని కార్యక్రమాన్ని ఎవరు ఊహించని విజయ తీరాలకు చేర్చారు. ఇంత మందికి సరిపడా ఏర్పాట్లు చేయటానికి సమయము అనుకూలించనప్పటికీ మన వాలంటీర్లు అందరూ ముందుకొచ్చి అన్ని విషయములను చక్కబెట్టారు. అప్పటికప్పుడు అంత మందికి భోజనాది సౌకర్యాలు కల్పించటం లాంటి కష్ట తరమయిన పనులను కార్యవర్గం, వాలంటీర్లు, మరియు మా సమితి ప్రచార, పోషక కర్తలు మరియు దాతల సహాయ సహకారముల వల్లనే సాధ్యపడింది. వారందరికి ఈ సందర్భముగా మరియొక్క సారి ధన్యవాదాలు. మీకు ఎవరికైనను ఎటువంటి అసౌకర్యము కలిగి ఉంటే మమ్ముల క్షంతవ్యుల జేయగలరని మనవి.

ఈ యేడు ప్రణాళికాబద్ధముగా కార్యక్రమ నిర్వహణ గురించి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేయటానికి ఎన్నో అంశాలు పరిశీలించి - అంతర్జాలములో ప్రవేశానికి రుసుమును తగ్గించి అమ్మకానికి పెట్టటం, ముఖ పుస్తకములో టపాలు విరివిగా ప్రచురించటం, సభ్యుల సంఖ్యను నమోదు చేసుకొన్న కళా రూపాల ద్వారా ఒక అంచనాకు రావటం, వీలున్నంత మంది వచ్చే విధముగా మన దగ్గరి సభా మందిరాల్లోనే అన్నీ కార్యక్రమములు చేపట్టటం లాంటి నిర్ణయాలు అమలు పరుస్తున్నాం.

ఇక పోతే మన తెలుగు సమితి ఇలా మన పండగలతో సహ మరిన్ని కార్యక్రమాలను మీ ముందుకు తీసుకొని వస్తూ ఉంది. మా ఇంటి చిన్నారులతో సైతం తెలుగులో నాన్నా! అని పిలిపించుకొనెడి అదృష్టాన్ని తీసుకొచ్చిన "తెలుగు బడి", శాస్త్రీయ సాంస్కృతిక కళా వైభవాన్ని ఇంటింటి చిన్నారులకు పరిచయం చేయటానికి ముస్తాబవుతున్న "సంకీర్తనము", మన వారికి మేమున్నమనే నినాదాన్ని చేతల్లో చూపెడుతున్న "సేవ"... ఇలా ఎన్నో! వీటన్నిటి వెనక నిర్విరామముగా కృషి సల్పుతున్న స్వచ్ఛంద సేవక (వాలంటీరు) దేవుళ్ళకు మీ మరియు మా సమితి కార్యవర్గము తరపున నా కృతజ్ఞతా పూర్వక నమస్సుమాంజలులు!

మీ

భాస్కర్ గంగిపాముల

# WATS - 2015 కార్యవర్గం

## సాయిబాబ తాళ్ళూరి - కార్యదర్శి



సంబరమొప్పగా శంకర నేత్రాల యమ్మున సభ్యుడై హాయిగాను, తనవంతు కృషి చేసి తాదాత్యమొందెడి, సాయిబాబ తెలుగు సమితి యందు, కార్యదర్శిగనుండి ఘనతమమ్ముగ తన శక్తియుక్తులనిచ్చి సక్తి చూపి, వేడ్కతో తానుండి విమలచిత్తమ్ముతో, అందరి హృదయాల పదిలమయె

## అనురాధ గోపాళం - సాహితీ కార్యదర్శి



సాయిూశు సేవలో సతతమానందమున్ మనసార బొందెడి మహిళ యైన సద్గుణముల రాశి సౌజన్య వారాశి అనురాధ, ఈనాడు మనసు నిలిపి తెలుగుబడిని తాను తీర్చిదిద్దుచునుండె జనులు మెచ్చునటుల జయకరముగ. సమితి కొరకు తాను చక్కగా సాహితీ కార్యదర్శిగాను కరము వేడ్క , సేవలందజేయ శ్రేయోభిలాషియై వత్సరమ్ము సాగు వైభవముగా.

## రఘుప్రసాద్ బి ఆర్ -సాంస్కృతిక కార్యదర్శి



జనరంజకముగా సలుపగా సాంస్కృతీ కార్యక్రమములను ఘనముగాను. సమితి సాగును గాక సర్వులు మెచ్చగా, సంబరాలుప్పొంగ సంస్తుతముగ. ఆ చిరంజీవికి అనుగు శిష్యుని రీతి, నృత్యాలు సల్పుచు ఉత్సుకతన సాగు రఘుప్రసాద్ సంతసముప్పార, నిలిచె సేవలు చేయ నిష్ఠ బూని .

# WATS - 2015 కార్యవర్గం

### వెంకట నాగరాజు - కోశాధికారి



సమితి నిధుల నెల్ల సద్వివేకముతో, కంటికి రెప్పగా కాచుచుండు.

నిధుల వాడుకయందు అతిజాగరూకుడై, కర్తవ్యము సల్పు కాంతియుతుడు,

నాగరాజేవేళ  జగదీశు కరుణతో, కోశాధికారిగా కూర్మి నిలుపు.

### శ్రీధర్ దండాపంతుల - వెబ్ మాస్టర్



పరుగుల పర్వాన ప్రమదముప్పొంగగ, పాలుపంచుకొనెడి భవ్యమూర్తి.

శ్రీధరుడీనాడు సాధన చేయుచు,  సాంకేతిక జ్ఞాన సంపదిచ్చి

మన సమితికి తాను మాన్యత గూర్చగా, తహతహలాడుచు తనరుచుండె.

### 2015 కార్యవర్గ ఆశీర్వచనం

**--రాంపల్లి నరశింహారావు**

కార్యవర్గమీరీతిగా పరవశాన,  ఐక్యతారాగబద్ధులై అద్భుతముగా

సమితికిడుచుండ సేవలన్ సాటిలేక, నూత్నవత్సరమే సాగు నుజ్జ్వలముగా.

జీవనాకసమున జిలుగువెల్గుల మోద, జ్యోత్స్న వెల్లివిరియ అతిశయాన

సభ్యబృందమెల్ల  సర్వేశు కరుణతో  సకల శుభములమర సాగుగాక.

# WATS తెలుగు బడి

మీ పిల్లలకు మన మాతృభాష నేర్పించాలనుకుంటున్నారా? అమ్మమ్మ లు,తాతయ్యలు, నానమ్మలతో చక్కగా తెలుగు లో సంభాషిస్తే వినాలనుకుంటున్నారా? అయితే ఇంక ఎందుకు ఆలస్యం? మన అందరి తెలుగు బడి మూడు లొకేషన్స్ లో నడపబడుతుంది

## వేద టెంపుల్ - REDMOND



## HTCC టెంపుల్ - BOTHELL




తేనెలొలికే భాష
తెలుగు
అమ్మదనం నిండిన
కమ్మనైన భాష
తెలుగు
యాబది ఆరక్షరాల
రత్న మాల
తెలుగు
యే దేశమేగినా నీ
ఆత్మబంధువు
తెలుగు

## ఇస్కాన్ టెంపుల్ - SAMMAMISH



సంస్కృతంబులోని
చక్కెర పాకంబు
అరవ భాషలోని
అమృత రాశి
కన్నడ భాషలోని
కస్తూర వాసన
కలిసిపోయె
తేట తెలుగు నందు

మీ సందేహాలు, ప్రశ్నలు వెంటనే మాకు literary@watsweb.org కి పంపండి. మీకు తెలుగు భాష నేర్పించాలనే ఆసక్తి ఉంటే మమ్మల్ని సంప్రదించండి.




**మీరు లేదా మీ పిల్లలు భారతదేశం యొక్క సాంప్రదాయ కళలు నేర్చుకోవాలనుకుంటున్నారా?**

**అయితే ఆ అద్భుతమైన అవకాశాన్ని ఇప్పుడు మీరు సద్వినియోగం చేసుకోండి . WATS సంకీర్తనం నిర్వహిస్తున్న కళా రూపాలను నేర్చుకోండి.**

**మీరు కూడా సంకీర్తనంలో భాగస్వామ్యులై వాలెంటీరు చేయదలచుకుంటే**

**sankeerthanam@watsweb.org లేదా board@watsweb.org ని సంప్రదించండి.**

# WATS - సేవ

*సోదర మానవుల సేవలో శరీరాలు శిధిలమై నశించేవారు ధన్యులు*

*- స్వామి వివేకానంద.*

తెలుగు వారందరినీ ఒకే వేదికపైకి చేర్చి మన సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాల వారికి అందించటానికి వాట్స్ కృషి చేస్తున్న విషయం అందరికీ విదితమే. అలాగే, కష్టకాలంలో దేశం కాని దేశంలో, మేమున్నామంటూ వాట్స్ మన సియాటిల్ తెలుగువారికి ఆర్ధిక మరియు మాట సాయం చేయుటకు సేవ అనే బృహత్తర కార్యక్రమం చేపట్టింది. ఇప్పటి దాక కొద్ది నెలల వ్యవధిలోనే ఎంతోమందికి సాయం అందించటం జరిగింది.వాటి వివరములు:

- పాస్ పోర్ట్ పునరుద్ధరణ చేయించుకున్న ఒకరికి పొరపాటున వేరొకరి పాస్ పోర్ట్ పంపటం జరుగగా, వారు సాన్ ఫ్రాన్సిస్కోలోని భారతీయ కాన్సులేట్ ని సంప్రదించ యత్నించిరి. వారు అందుబాటులోకి రాక, వాట్స్ ని సంప్రదించగా, మనం కాన్సులేట్ వారితో మాట్లాడి వారి పాస్ పోర్ట్ త్వరితముగ వచ్చేలా చర్యలు తీసుకొనుట జరిగింది.

- అలాగే అక్షోభ్య అనే చిన్నారికి కాలేయ మార్పిడి అవసరమై, ఆ ఖర్చు భరించెడి స్తోమత లేక అందరితో పాటుగా వాట్స్ ని సంప్రదించగా, మేము అక్షోభ్య అనెడి ఒక నిధిని యేర్పరిచి, విరాళాలు సేకరించాము .

- అలాగే ఈ మధ్యన శివ అనే యువకుడు మరణించగా, అందరితో పాటు వాట్స్ కూడా అతని పార్ధివ దేహాన్ని స్వస్థలానికి పంపుటకు తగినంత సాయం అందించింది.

మీరు కూడా మా సేవా టీంలో వాలెంటీర్ చేయదలుచుకుంటే, Board@watsweb.org ని సంప్రదించగలరు

ఎవరయినా దాతలు విరాళాలు ఇవ్వదలచుకుంటే మమ్మల్ని సంప్రదించగలరు.

# అంతరంగం

-రాంపల్లి నరశింహారావు

గానమ్ముసేయగా గంధర్వుడను గాను.
గానమాధురి చాటు గళములేదు.
పద్యమ్మువ్రాయగా పండితుండను గాను.
కవనంపు పటిమయే గానరాదు.
చిత్రమ్ము గీయగా చిత్రకారుడగాను ,
ే‌తి నైపుణ్యపు చేవలేదు
మంజుభాషణమున మాధవా నినుగొల్వ.
పదములు దొరలవు పెదవినుండి.
నిర్మలచిత్తాన నిన్ను సేవించగా,
అంతరంగ శత్రువులడ్డుకొనిరి.
సగటుమనిషినయ్య సచ్చిదానందుడా !
కరుణ కురియుమోయి కమలనేత్ర!
శాంతచిత్తమొసగి సద్భక్తిధారల
జీవితమును గడుపు చేవ నిడుము.

ప్రార్ధనల్ చేసెద పరమాత్ము నిత్యమ్ము.
మది యెచ్చటెచ్చటో మసలుచుండ,
పలుకుచుండె పెదవి పరమేశునామమ్ము.
పాడుచిత్తమరయ పరుగుదీసె,
తాళాలు చేబూని దరువేయుచుంటిని.
తలపులో శ్రీహరిన్ నిలుపనైతి.
అక్షద్వయము జూచు హరిహరు చిత్రమున్
ఆలోచనల్ జూడ అసలువేరు,
జలతరంగమటుల చపలచిత్తంబయె,
మనమునందు శాంతి మాయమాయె
చిత్తమందు నిన్ను చిత్రించు భాగ్యమున్
ేగయొసగుమయ్య వేణుధరుడ!

ఆత్మవిశ్వాసమే అడుగంటెనోదేవ,
ఆవేశమెన్నగా అధికమయె,
క్రోధమ్ము హెచ్చాయె శ్రీధరా వినుమయ్య.
పరికించ పెరిగెను పిరికితనము
ఏకాగ్రతయు లేదు ఏ పనియందైన,
వాచాలతయు హెచ్చె వాస్తవముగ
అవలక్షణములన్ని అగుపించు నాయందె
యెదుటిమనిషి తప్పులెంచుచుంటి
దారితప్పు నన్ను దరిజేర్చుమోయీశ,
కరుణకురియగజేసి కమలనాభ.
అన్యమెరుగనయ్య ఆరాధ్యదైవమా,
దిక్కు నీవె నాకు దీనబంధు.

పడిపోయినవి దేవ పండుటాకులెకాదు,
సత్సంప్రదాయాలసద్రుమాలు.
మాయమైపోయెను మల్లెతీగలెకాదు.
సుస్నిగ్ధచిత్తాల సుమములరయ.
మోడువారినవి ఆ మోదుగులేకాదు.
స్వచ్ఛ నిష్కపట హాసములుకూడా.
పచ్చదనము నేడు మరుగునపడుచుండె,
జాలిగుండెలులేని జనులరీతి.

ద్వేషబీజాలునిండ యే దిక్కులేక
తోటయేకాదు బ్రతుకులబాట కూడ తారుమారైనదోయి మాధవ నవీన ,
జీవనముకూర్చవలె నీవు చిత్తగించు.

మానవత్వమిపుడు మరిమరి వికసించి,
పులకరించి జనులు పుడమియందు.
పూర్ణతృప్తినొంది మోహనమ్ముగ సాగు,
వరమునొసగుమయ్య వాసుదేవ !

మన్మధ యడుగిడెడి మహితమౌతరుణాన
మాధవుని కొలిచెద మరలమరల.
విశ్వమానవాళి విమలచిత్తాలతో వరలు కొరకు నూత్నవత్సరాన



భావిజీవనయాత్రలో భాసురముగ,
సంతతానందసందోహ సంబరముల
నిత్యతృప్తినిబడయుచు నిఖిలజగతి
వందవత్సరాల్ జనులెల్ల వరలుగాక!



SUREKHA K. MURTHY

Realtor ®, CSP, Relocation & WBS Specialist

(425) 941 0654

Surekha@Windermere.com

RESIDENTIAL ◆ NEW CONSTRUCTION ◆ INVESTMENTS

www.SKMHomes.com

Windermere

Windermere Real Estate/Northeast, Inc.




ONE STOP SHOP FOR INDIAN FOOD & GROCERIES

Swagath

FOOD & GROCERIES

STORE HOURS : 10:00 AM - 10:00 PM

14504 NE 20TH ST BELLEVUE WA 98052

Enquiries & phone orders

FOODS:(425) 214 5800

STORE:(425) 644 3262



# తెలుగు పద బంధం

- సింగరాజు నటరాజ శర్మ

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | | 3 | ■ | 4 | | 5 | 6 |
| 7 | | ■ | 8 | 9 | | ■ | 10 | |
| | ■ | ■ | ■ | | ■ | ■ | ■ | |
| 11 | 12 | ■ | 13 | | 14 | ■ | 15 | |
| ■ | 16 | | | ■ | 17 | | | ■ |
| 18 | | ■ | 19 | 20 | | ■ | 21 | 22 |
| | ■ | ■ | ■ | | ■ | ■ | ■ | |
| 23 | 24 | ■ | 25 | | 26 | ■ | 27 | |
| 28 | | | | ■ | 29 | | | |

**అడ్డం**

1. మంగళమగుగాక (4)
4. దట్టమైన (4)
7. కొను (2)
8. కంటి కొసచూపు (3)
10. అటు నుంచి సుబ్బమ్మ (2)
11. కలపను కోయునది (2)
13. జింక, ఏనుగు (3)
15. ఊట కాలువ (2)
16. నడ బావి (3)
17. అబద్ధము (3)
18. నాయకుడు (2)
19. కుత్తుక (3)
21. రహస్యం (2)
23. దేవాలయం (2)
25. గొట్టము (3)
27. ఆకు యొక్క నరము (2)
28. గాడిద పిల్ల (4)
29. తరమును తెలిపెడు భాగమే (4)

**నిలువు**

1. భృగు వారం (4)
3. ఒక మతం ప్రకారం 'కాపరి' కింది నుంచి (2)
4. ____ లాకుడు (శివుడు) (2)
5. బరణి (2)
6. కుంభ వృష్టిలో (4)
9. లోతైనది (3)
12. _____ పుత్రుడు (శుంఠ) (3)
13. బాణము (3)
14. చందనము (3)
15. లీనమగు (3)
18. కింది నుంచి చక్కగనే (4)
20. కపటము (3)
22. పైకి పెట్టిన తేనెపట్టు (4)
24. జింక పైకెగిరింది (2)
25. కోసిన పైరున చిగురు మొలక (2)
26. Story వికృతి (2)
27. మక్షికము (2)

సమాధానాలు 18 వ పేజీలో




## తమాషా పద్యం!

అగ్గిపెట్టె చూడ నాలుగు మూలలుండు...
పొట్ట విప్పి చూడ పుల్లలుండు...
పుల్లగీసి చూడ మండుతుండు...
వేలుపెట్టి చూడ కాలుతుండు!

Best in Class™
Education Center




## శ్రీకాకుళం

హలో ఫ్రెండ్స్, నా పేరు కీర్తన. నేను 6వ తరగతి చదువుతున్నాను. నా చెల్లి పేరు రోషిణి. తను రెండవ తరగతి చదువుతుంది. మా ఇద్దరికీ బాగా నచ్చిన ప్రదేశం ఆంధ్రప్రదేశ్ లో ఉన్న శ్రీకాకుళం. మేము 2013 లో వేసవి సెలవులకు మా అమ్మమ్మ గారి ఊరైన శ్రీకాకుళం వెళ్ళాము. మీకు ఇంకొక విషయం తెలుసా? ఆ ఊరికి ఇంకో పేరు కూడా ఉందండి, అదే పూర్ మాన్స్ ఊటి. అక్కడ మా తాతగారు నన్ను ఎన్నో గుళ్ళకి తీసుకుని వెళ్ళారు. వాటిలో అరసవల్లి ( సూర్యదేవుడి ఆలయం), శ్రీకూర్మం కూర్మనాధుని ఆలయం చాలా ప్రతిష్ఠాత్మకమైనవి మరియు ప్రపంచ ప్రసిద్ధి గాంచినవి. మా అమ్మమ్మ వీటికి సంబంధించిన మంచి కథలు ఎన్నో చెప్పింది. అలాగే రకరకాల పిండివంటలు చేసిపెట్టింది. అవి మన పిజ్జాలు, బర్గర్లు కన్నా చాలా రుచిగా ఉన్నాయి. మా అమ్మ నాకు పరికిణీలు,నగలు కొన్నది.అవి చాలా బాగున్నాయి. ప్రతిరోజు సాయంత్రం మా కజిన్స్ తో చాలా ఆటలు ఆడుకునేవాళ్ళం. రాత్రి భోజనాలు అందరం కలిసి తినేవాళ్ళం. ఎప్పుడు అక్కడికి వెళ్ళినా మేము బాగా సరదాగా గడుపుతాము. ఉగాది శుభాకాంక్షలతో

—-మీ కీర్తన, రోషిణి





## గోల్కొండ

మీ అందరికి ఉగాది శుభాకాంక్షలు.ఇండియాలో నాకు ఇష్టమైన ప్రదేశం గోల్కొండ కోట. నేను అక్కడికి 2014 డిసెంబరులో వెళ్ళాను. గోల్కొండ కోట హైదరాబాదులో ఉంది. అది చాలా పెద్ద కోట. ఈ ఫోర్ట్ కుతుబ్షాహి రాజులకు కాపిటల్. రామదాసు అనే టాక్స్ కలెక్టర్ ని అక్కడ జైలులో పెట్టారు. ఎందుకు అంటే అతను టాక్స్ డబ్బులతో భద్రాచలం గుడి కట్టాడు. అప్పుడే ఆ ఫోర్ట్ లో చాలా టెక్నాలజీ వాడారు. గోల్కొండ ఫోర్ట్ పైన క్లాప్స్ కొడితే కిందకి వినిపిస్తాయి. సెక్యూరిటీ కోసం అలా కట్టారు. గెస్ట్ రూం లో గెస్ట్ లు మాట్లాడుకుంటే వేరే కార్నర్ లో వినిపిస్తుంది. అంత పెద్ద కోటకి వాటర్ కోసం 2 పెద్ద చెరువులు కట్టారు. 2 పెద్ద పైప్స్ ఆ నీళ్ళు పైకి పంప్ చేసేవి. పైన ఒక గుడి ఉంది. అది చాల పాపులర్. అలాగే చాల మసీదులు ఉన్నాయి. రోజు రాత్రి లైట్ షో ఉంటుంది. కోట అంతా రంగురంగుల లైట్స్ వేస్తారు. కథలు చెపుతారు. గోల్కొండ ఫోర్ట్ కి కొంచం దూరంలో కుతుబ్షాహి రాజుల టూంబ్స్ ఉన్నాయి. అక్కడ చాలా సినిమాలు తీస్తారు. మీరందరూ కుడా ఈసారి హైదరాబాదు వెళ్తే ఈ ఫోర్ట్ కి వెళ్ళండి.

—-మీ వివేక్ మరియు వినీత్

## నా ఇండియా ప్రయాణంలో 'చార్మినార్' ముచ్చట్లు

హలో, నా పేరు మధు ప్రశంస, ముందుగా అందరికీ ఉగాది శుభాకాంక్షలు. మా తమ్ముడు సూర్య ప్రతీక్, అమ్మ, డాడీ అందరమూ కలిసి పోయినసారి హాలీడేస్ లో ఇండియా వెళ్ళి, అక్కడ 3 నెలలు వున్నాము. తాతయ్యలు, నాన్నమ్మ, అమ్మమ్మ, బాబాయిలు, పిన్ని అందరమూ సరదాగా తిరిగి చాలా ప్రదేశాలు చూసేము. అందులో నాకు బాగా నచ్చినది 'చార్మినార్'.అది హైదరబాద్ లో వున్నది. 'చార్మినార్' చాలా ముఖ్యమైన, చూడతగిన స్థలము. అందుకే నాకు 'చార్మినార్' గురించి తెలుసుకోవాలనిపించి, మా తాతయ్యను అడిగేను. అప్పుడు ఆయన ఈవిధంగా చెప్పేరు. మీరు కూడా 'చార్మినార్' యొక్క గొప్పతనాన్ని నా మాటల్లో తెలుసుకోండి.

హైదరబాద్ అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది 'చార్మినార్'. దీనిని 'కులీ కుతుబ్ షా' క్రీ. శ. 1591-92 సంవత్సరములో నిర్మించేరు. దీనికి నాలుగువైపులా నాలుగు (హిందీలో చార్) స్తంభాలు కలవు.'స్తంభం' అనగా హిందీలో 'మీనార్'. నాలుగువైపులా నాలుగు స్తంభాలుగలది కనుక దీనిని 'చార్ మీనార్'అంటారు. దీనిలో రెండు అంతస్థులున్నవి. అవి యెక్కడానికి 149 మెట్లు కూడా కలవు. దీనికి నాలుగువైపుల 4 పెద్ద గడియారాలు కూడా వున్నవి. దీనిని దర్శించడానికి చాలామంది విదేశీయులు కూడా వస్తున్నారు. అలాగే యిక్కడ చాలా రకాలైన షాపులు కూడా వున్నవి. అందులో యిక్కడ ముఖ్యంగా చీరలు, గాజులు, ముత్యాలకు మంచి పేరుంది. 'చార్మినార్' కు దగ్గరలోనే ముస్లింలకు పవిత్రమైన పురాతన కట్టడం 'మక్కా మసీదు' కూడా కలదు. నేను మళ్ళీ ఇండియా వెళ్ళిన ప్రతిసారి కూడా 'చార్ మీనార్' చూడడానికి వెళ్తాను. మీరందరు కూడా ఇండియా వెళ్లినప్పుడు తప్పక 'చార్ మీనార్' చూడాల్సినదే. ఇక వుంటాను. బై బై.

—మీ మధు ప్రశంస



## నాకు నచ్చిన నా హైదరాబాదు

హలో, అందరికీ నమస్కారం. నా పేరు అమోఘ్. నేను ఈ మధ్య మా అమ్మ, చెల్లి అన్వితతో కలిసి అమ్మమ్మ వాళ్ళ ఊరైన హైదరాబాదు వెళ్ళాను. ఆ ఊరు నాకు బాగా నచ్చింది. అక్కడ నేను తాతయ్యా, అమ్మమ్మ, చెల్లి, అమ్మతో కలిసి జూ కి వెళ్ళాను. జూ లో తెల్ల పులిని చుసాను. రకరకాల పక్షులు, ఏనుగులు, కోతులు,పాములు ఉండి జూ చాలా బాగా నచ్చింది. ఒక గుహలో చీకటిలో గుడ్లగూబని చూసాను. భయం వేసింది కానీ సరదాగా అనిపించింది. చెల్లి, నేను ఒంటె కూడా ఎక్కాము. హైదరాబాదులో చాలా టెంపుల్స్ ఉన్నాయి. ఒక కొండ మీద వెంకటేశ్వర స్వామి టెంపుల్ ఉంది, దానిని బిర్లా మందిర్ అంటారు. అక్కడే నక్షత్రాలను చూపించే ప్లానిటోరిఉం కూడా చూసాము. అలాగే పక్కనేఉన్న హుస్సేన్ సాగర్ లో ఉన్న బుద్ధుడి విగ్రహం కూడా బాగా నచ్చింది. అలాగే చాలా పార్కులు, చార్మినార్ అనే పాత కాలం నాటి గోపురాలు, గోలుకొండ కోట చూసాము. ఇన్ని మంచి మంచి ప్రదేశాలున్న హైదరాబాదు నాకు చాలా బాగా నచ్చింది. మళ్ళా ఎప్పుడు సెలవులు వస్తాయా ఎప్పుడు అక్కడికి వెళదామా అని ఎదురు చూస్తున్నాను. అందరికీ ఉగాది శుభాకాంక్షలతో.

- మీ అమోఘ్



## వరంగల్


నా పేరు నిపుణ్ శివసాయి గౌరిశెట్టి. మా నాన్నగారు శ్రీ వెంకటనాగరాజు. మా స్వగ్రామం నూతనంగా ఏర్పడిన తెలంగాణా రాష్ట్రంలోని వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలంలోని వేలేరు అంటే నాకు చాలా ఇష్టం. పూర్వం మా జిల్లాను పాలించిన కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన ప్రముఖ చారిత్రక స్థలాలు వేయి స్తంభాల గుడి ,రామప్ప గుడి, భద్రకాళిగుడి, వరంగల్ కోటలు కలవు. గత వేసవి సెలవులలో నేను ఇవి చూసి చాలా ఆనందం చెందినాను. కాకతీయ రాజులు నిర్మించిన రామప్పచెరువు, ధర్మసాగరం చెరువులు అతి పెద్ద చెరువులు. మా ధర్మసాగర్ చెరువు నుండి అతి పెద్ద నగరం వరంగల్ కు త్రాగు నీరు అందించబడుచున్నది మా వరంగల్ జిల్లాను త్రినగరి అని కూడా అంటారు అనగా కాజీపేట్, హన్మకొండ,వరంగల్ పట్టణములు కలిసి ఏర్పడిన అతి పెద్ద నగరం. ఉద్యమ పరంగా మా ఓరుగల్లు జిల్లాను పోరుగల్లు అని పిలుస్తారు. మా జిల్లాను పాలించిన కాకతీయ రాజుల చరిత్ర సమగ్ర రూపం త్వరలో రాబోయే "రాణి రుద్రమ దేవి" సినిమా లో మీరు చూస్తారు ఇంకా ఎన్నో ప్రత్యేకతలు గల మా వరంగల్ జిల్లా లో నేను జన్మించడం చాలా గర్వంగా భావిస్తున్నాను.

----**నిపుణ్**



అందరికీ నమస్కారం. నా పేరు అంకిత్. నేను, అమ్మ, నాన్న, చెల్లి నిఖిత తో ఇండియా వెళ్ళాను. ఇండియాలో నాకిష్టమైన ప్రదేశాలు చాలా ఉన్నాయి. ముందుగా నాకు హైదరాబాద్ ఇష్టం, ఎందుకంటే అక్కడ నాకు కజిన్స్ ఉన్నారు. అందరం పార్కులకి వెళ్ళాము, శిల్పారామం వెళ్ళాము. అక్కడ గంగిరెద్దులు చూసాను. యెడ్లబండి ఎక్కాము. చాలా షాపింగ్ చేసాము. వాటర్ ఫౌంటెన్ లో ఆడాము. తర్వాత రైలులో మా అమ్మమ్మ, నానమ్మ వాళ్ళ ఇంటికి వెళ్ళాము. నాకు అక్కడ చాలా ఇష్టం ఎందుకంటే మాంగో చెట్లు, కొకొనట్ చెట్లు ఉన్నాయి. రోజు మాంగో జూస్ చేసేవాళ్ళం. అలాగే చాలా గుళ్ళకి వెళ్ళాము. చుట్టాలు అందరితో గడిపాము. మళ్ళీ ఎప్పుడు వెళ్తామా అని ఎదురు చూస్తున్నాను. అందరికీ ఉగాది శుభాకాంక్షలతో-- మీ

**—అంకిత్**



## మెరీనాబీచ్

హలో అందరికీ నమస్కారం. మేము పోయిన సంవత్సరం ఎండా కాలం సెలవులలో ఇండియాలోని చెన్నై కి వెళ్ళాము. అక్కడ మెరీనా బీచ్ మాకు బాగా నచ్చింది. బీచ్ వెంట నడుస్తుంటే ఫోర్ట్ మ్యూజియం, గాంధి తాత విగ్రహం, మద్రాస్ యూనివర్సిటి లాంటి ఎన్నో ఆసక్తికర ప్రదేశాలు కనిపించాయి. ఈ బీచ్ ఇండియాలోనే అతి పొడవైన నగరపు బీచ్ అని, ప్రపంచంలోనే రెండో అతి పెద్ద బీచ్ అని మా బాబాయి చెప్పారు. ఈ బీచ్ ఎప్పుడు చూసినా యాత్రికులతో కిటకిటలాడుతుంది. వారాంతంలో అయితే ఇసుక వేస్తే రాలనంత జనం. బీచ్లో ఎక్కడ చూసినా చిన్న చిన్న షాపులు ఉంటాయి. గాలిపటాలు, ఐస్ క్రీములు, తినుబండారాలు అమ్ముతారు. అలాగే మాలాంటి పిల్లల కోసం పోనీ రైడ్స్, జైంట్ వీల్ లాంటి ఇంకెన్నో సరదాలుంటాయి. పోని రైడ్స్ ఎంత సేపు చేస్తామంటే మా డాడి పర్సు ఖాళీ అయ్యేదాకా. ఈ బీచ్ మాకు ఎందుకు ఎక్కువ ఇష్టం అంటే, చెన్నయి లాంటి వేడి ప్రదేశంలో బీచ్ ఒడ్డున చల్లగా హాయి గా ఉంటుంది. మరి మీరు కూడా ఈ సారి చెన్నయి వెళ్ళి బీచ్ లో ఆడుకోండి సరేనా.. ఉగాది శుభాకాంక్షలతో

- **రిషిత మరియు రేయాన్ష్**




## హైదరాబాద్ జిందాబాద్

హైదరాబాద్ అంటె నాకు చాల ఇష్టం.

అది తెలంగాణ రాజధాని. ఆక్కడ పురాతనమైన చార్మినార్, గోల్కొండ ప్రసిద్ధమైనవి. చార్మినార్ పైకి ఎక్కి చూస్తే చాలా బాగుంటుంది. శాలార్జంగ్ మ్యూజియం లో గంట కొట్టె గడియారం నాకు చాలా నచ్చింది. బిర్లా మందిర్ ఎత్తయిన కొండ మీద ఉంటుంది. బిర్లామందిర్లో వెంకటేశ్వర స్వామి ఉంటాడు. గండిపేట మరియు హుసేన్ సాగర్ చెరువులు ఉన్నాయి. హుసేన్ సాగర్ చెరువు మధ్యలో బుద్ధ విగ్రహం ఉంది. అక్కడికి నేను మా అత్త, మామా ఇంకా అమ్మమ్మలతో వెళ్ళాను. ట్యాంక్ బండ్ పైన చాలా విగ్రహాలు ఉంటాయి.హైదరాబాద్లో మా ఆమ్మమ్మ, తాత, నాన్నమ్మ, తాత, మామ, అత్త, బాబాయి, పిన్ని ఇంక చాలా బంధువులు ఉన్నారు. అందుకే నాకు హైదరాబాద్ ఇంకా ఇష్టం.

-సాహిత్



## తెలుగుదనాల ఉగాది

వస్తుంది వస్తుంది మన్మథ నామ సంవత్సరం

తెల్ల వాళ్ళు, తెలుగు మాధుర్యం తెలుసుకొని

వాషింగ్టన్ లో వాట్స్ తెలుగు బడి లో చేరుతూ

అమెరికన్లు అందరు ఆంగ్లం మరచి 'అ', 'ఆ ' లు నేర్చుకుంటూ

ఆరు రుచులను ఆనందంగా ఆస్వాదించుతూ


తెలుగు పండుగ ల నన్నిటికి సెలవులు ఇవ్వాలని కోరుకుంటూ



\- మహిత్ ప్రతికంటం




| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 శు | 2 భ | మ | 3 స్తు | | 4 ని | బి | 5 డ | 6 ము |
| 7 క్ర | యం | | 8 క్రీ | 9 గం | ట | | 10 బ్బ | సు |
| వా | | | | భీ | | | | రు |
| 11 రం | 12 పం | | 13 సా | రం | 14 గం | | 15 సా | న |
| | 16 డి | గ్గి | య | | 17 ద | బ్బ | ర | |
| 18 నే | త | | 19 కం | 20 ఠ | ము | | 21 గు | 22 ట్టు |
| గ | | | | వ | | | | ప |
| 23 గు | 24 డి | | 25 నా | ళి | 26 క | | 27 ఈ | నె |
| 28 బా | లే | య | ము | | 29 త | ర | గ | తే |






## సమోసా పిన్ వీల్ చాట్ - వందన ప్రసాద్

**పిండికి కావల్సిన పదార్థాలు :**

1. మైదా పిండి – 2 కప్పులు
2. సన్న రవ్వ – 1 కప్పు
3. ఉప్పు - తగినంత
4. నూనె – 1 స్పూన్
5. నీళ్ళు - తగినంత

పైన ఉన్న పదార్థాలన్ని చపాతి పిండిలాగ కలిపి , ఒక గిన్నెలో పెట్టి, దాని మీద తడి బట్టను పెట్టాలి. పిండి కొద్ది సేపు నానే లోపల, మసాలాకి రెడీ చేసుకోవాలి.



**పిన్ వీల్ చాట్ : కావల్సిన పదార్థాలు:**

1. పుదీన చట్నీ – 2 స్పూన్స్
2. స్వీట్ చట్నీ – 2 స్పూన్స్
3. సన్న సెవ్ – 1 కప్
4. సన్నగా తరిగిన ఉల్లిపాయలు – 1 కప్
5. సన్నగా తరిగిన టొమాటొ – 1 కప్
6. ఉడకపెట్టిన నల్ల శెనగలు – 2 కప్స్
7. చిలికిన పెరుగు ( నీళ్ళు లేకుండా) – 1 కప్
8. ఉప్పు – తగినంత
9. కారం – తగినంత
10. సన్నగా తరిగిన కొత్తిమీర – 1 స్పూన్

**మసాలాకి కావల్సిన పదార్థాలు :**

1. ఉడకపెట్టి మెదిపిన ఆలుగడ్డ – 4 మీడియం సైజు
2. ఉడకపెట్టిన బఠాణి – 1 కప్పు
3. సన్నగ తరిగిన పచ్చి మిరపకాయలు – 1 టేబుల్ స్పూన్
4. సన్నగా తరిగిన కొత్తిమీర – 2 టేబుల్ స్పూన్స్
5. ధనియాల పొడి – 1 స్పూన్
6. జీలకర్ర – 1 స్పూన్
7. కారం – 1 స్పూన్
8. ఉప్పు – తగినంత
9. చాట్ మసాల – 1 స్పూన్

పైన ఉన్న పదార్థాలన్నీ కలిపి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో 1 స్పూన్ కార్న్ ఫ్లోర్ కి 1 కప్ నీళ్ళు వేసి జారుగా కలిపి ఉంచాలి. స్టవ్ మీద బాణాలి లో వేయించడానికి తగినంత నూనె పోసి వేడి చెయ్యాలి.

ఇప్పుడు కలుపుకున్న పిండిని మీడియం సైజు ఉండలు చేసుకుని పెద్ద చపాతి లాగా చేసుకుని దాని మీద మసాలా పూసి రోల్ చెయ్యాలి. రోల్ చెసాక అంచులవెంట ½ ఇంచ్ కట్ చేసెయ్యాలి. మళ్ళీ 1 అంగుళం చక్రాల్లాగ కట్ చేసి, ఆ చక్రాలని కలుపుకున్న కార్న్ ఫ్లోర్ లో డిప్ చేసి, వేడి నూనెలో ఎర్రగా వేయించాలి. ఇప్పుడు సమోసా పిన్ వీల్స్ రెడీ.



**తయారు చేయు విధానం :**

సమోస పిన్ వీల్స్ ని ఒక పళ్ళెంలో పరుచుకోవాలి. ఇప్పుడు ఒక వరుస ఉడకపెట్టిన నల్ల శెనగలు పరచాలి. దాని మీద తరిగిన ఉల్లిపాయలు, టొమాటొ జల్లాలి. మళ్ళీ పుదీన చట్ని, స్వీట్ చట్ని వెయ్యాలి. దాని మీద చిలికిన పెరుగు వెయ్యలి, మళ్ళీ ఉప్పు, కారం చిటికెడు జల్లాలి. దాని మీద సెవ్ వేసి కొత్తిమీర తో గార్నిష్ చెయ్యాలి. ఇప్పుడు సమోస పిన్ వీల్ చాట్ రెడీ. ఇది 6 గురికి సరిపోతుంది.

Online Jewelry store
Simpliful
a simple and beautiful touch
www.simpliful.com
www.facebook.com/TheSimpliful

# మహిళలు - మహారాణులు

## మెంతికూర పచ్చడి



**కావలసిన పదార్థాలు :**

మెంతి కూర - 1 కట్ట

పచ్చి మిరపకాయలు - 4, 5

చింతపండు చిన్న నిమ్మకాయ అంత

జీలకర్ర - హాఫ్ స్పూన్

నువ్వులు - సగం కప్పు

ఉప్పు - తగినంత

చిటికెడు పంచదార లేక చిన్న బెల్లం ముక్క

నూనె 4 స్పూన్స్

**తాలింపు కొసం :**

నూనె 2 స్పూన్స్

ఆవాలు,జీలకర్ర,మినపప్పు,ఎండుమిర్చి,కరివేపాకు,ఇంగువ, పసుపు.

**తయారు చేయు విధానం :**

ముందుగా మెంతికూర ఆకులను శుభ్రంగ కడిగి ఆరబెట్టాలి. తర్వాత మూకుడులో 2 స్పూన్స్ నూనె వేసి మెంతి ఆకులను వేయించాలి. అవి కొద్దిగా వేగాక పచ్చి మిర్చి, జీలకర్ర వేయాలి. అవి కూడా వేగాక పక్కన పెట్టి ,ఇంకొక మూకుడులో నువ్వులు వేయించాలి. చింతపండుని నీళ్ళలో నానపెట్టుకోవాలి లేదా రసం తీసుకోవాలి రుబ్బటానికి వీలుగా వుంటుంది. తర్వాత గ్రైండర్లో మొదట నువ్వులు వేసి గ్రైండ్ చేసాక, మెంతి ఆకుల మిశ్రమం వేసి, చింతపండు రసం వేస్తూ గ్రైండ్ చెయ్యాలి. ఒక గిన్నెలోకి తీసి ఉప్పు సరిపడ, తీపి ఇష్టపడేవాళ్ళు ఇష్టానికి సరిపడ వేసుకోవాలి. ఆ తర్వాత మూకుడు పెట్టి, అన్ని పోపు దినుసులు వేసి తాలింపు వేసుకోవాలి.

**-అను కుంట**

## చీ(ర)త్రం భళారె విచిత్రం

పెళ్ళిపట్టు చీర కడదామంటే, కంచి పట్టు కంచికి వెళ్ళింది, ఇప్పుడు మలాయి పట్టు కట్టు అన్నారు. మలాయి పట్టు కొందామంటే, పట్టు తీసి గట్టు మీద పెట్టి కట్టు నెట్టు అన్నారు. పోని ఆ నెట్టె కడదామంటే నెట్ ఫ్యాషన్ చెట్టెక్కింది, జ్యూట్ బెస్ట్ బెట్ అన్నారు.జ్యూట్ కడదామంటే మళ్ళా బెనారస్ పట్టు లేటెస్ట్ కట్టు అన్నారు. పోని అదయినా కొని చూద్దామంటే ఇవాళ ఇక్కత్ రన్నింగ్ ఫ్యాషన్ అన్నారు.వెంటనే వచ్చింది ఉప్పాడ పట్టు నేనున్నానంటూ ఎక్కడికిపోనంటూ. చందేరి, కలంకారి,బగల్పురి, సాటిన్, వెల్వెట్, ధూపియాన్, సాంప్రదాయ, గద్వాల, మట్కా, పొల్కా, గోటా ఒకటా రెండా ? దేవుడా.. ఇన్ని ఆప్షన్స్ ఎందుకిచ్చావు మనఃశాంతి లేకుండా?చీరకు వేల రూపాయలు పెట్టు, బ్లౌస్ కి 10 రెట్లు ఎక్కువ పెట్టు అనే కొత్త ఫ్యాషంతో తల తిరిగేట్టు. కావాలి మాకొక రంగులు మర్చే చీర, ప్యాచులు మార్చు చీర, మా పతిదేవుల పర్సులు జర బద్రంగా ఉండేలా. పాటూరు, పేటేరు, మంగళగిరి, వెంకటగిరి ఊరిపేర్లనుకొనేరు తెలియని వారు..కాదు సామి, మా చీరల పేర్లు అనగానే తెల్లముఖం వేసేరు. మాధురి, ద్రౌపది, వాణిశ్రీ.. అమ్మాయిలేమో అనుకునేరు.. కాదు చీరల వెరైటీలు అనగానే మరి ఫక్కున నవ్వేరు, కాదేది చీరకనర్హం అంటూ. యే దేశమేగిన, ఎన్ని ఖండాలు దాటినా, చీరే భళారె అంటూ, ఫ్యూజన్లు చేస్తూ కంఫ్యూజన్ల ప్రపంచంలో కొట్టుమిట్టాడుతూ, అయినా చెయ్యెత్తి చీరకు జై కొడుతూ, డిసైడ్ అయ్యాము "సాటి రాదు ఏదీ ఆరు గజాల చీరకు"! అంటూ.

**-అనురాధ గోపాళం**




Highest Quality Care in a Personal Manner
General Dentistry
Emergency Same Day Treatment
Preventive Care
Exams
Cleaning
Sealants
Restorative Care
Fillings
Stainless-Steel Crowns
Sedation Dentistry
General, Oral & Nitrous
Conveniently located close to 520 & Microsoft
Specialist Dental Services
Pediatric Dentist, Prosthodontist & Periodontist
Cosmetic Dentistry
Whitening, Crowns, Veneers, Bridges, Smile Makeover
Root Canals
TMJ, Night/Sports Guards
Sleep Apnea Treatment
Extractions
Surgical Wisdom Teeth
Implants & Implant Crowns
Dentures/Partials
Call
425.641.5000
for appointments
BelRed Dentists
www.BelRedDentist.com

INDIAN CUISINE
BELLEVUE 425-641-4442
BOTHELL 425-481-6900

FOODS
REDMOND 425-861-3800
BOTHELL 425-483-3000
ISSAQUAH 425-313-1983

VIDEO
REDMOND 425-881-6925

BAKERY
REDMOND 425-881-6284

CHAT & SWEETS
REDMOND 425-881-6284

mayuri
FAMILY OF BUSINESSES

THANK YOU FOR YOUR CONTINUOUS PATRONAGE TO OUR FAMILY OF BUSINESSES

MAYURI FAMILY OF BUSINESSES
www.mayuriseattle.com
1.800.874.5593




ఎగసి పడే కెరటాలు, దుముకుతున్న జలపాతాలు, గలగల పారె నదులు.. ఇవన్ని గుర్తుకుతెచ్చే పదం ఒకటే.. యువత !! పార్టీలు, పండుగలే కాదు; చదువులు, చిలిపితనాలే కాదు; వాలంటీరింగ్ లోను, సాయమందించటంలోనూ అన్నింటిలోను ఎప్పుడూ ముందుంటామంటూ, పెద్దవారి ఆలోచనలకు, అనుభవాలకు విలువ ఇస్తూనే తమ స్వంత పంథాలో ఉన్నతశిఖరాలు అధిరోహిస్తామంటున్న మన యువ తేజాల ఆలోచనలు వారి మాటల్లోనే............

*Hi, I'm Mahathi and I'm a freshman at Skyline High School. My favorite classes are biology and social studies. I'm also involved with Club Med at my school and am entering the WCTSMA competition in April. Outside of school, I volunteer at my dance school, assisting a class for younger kids. I was a VOICE mentor as well, and helped kids who struggled with concepts in academics. I also volunteer at Science Infinity, an organization that fosters the love of science among kids up to middle school and sends teams to the science bowl, often reaching nationals. I volunteered for VOICE in middle school before school once a week. I was assigned to a second grader who recently moved to the United States from Germany. She spoke little English, and was shy, so it was a challenge helping her assimilate with her class and what was being taught. Over the course of the year, it was astounding to see the progress that was reached, the student had transformed from someone who hardly spoke in class to an outgoing, funny and dynamic person. This experience really showed me that someone like me, an ordinary teenager could actually change something for the better. Now, I'm not exactly planning to go into the teaching profession when I'm older, but it showed me that no matter the size of your action, it can make an impact on the community and is a lesson that I will carry forward with me into the future.*

**—*Mahathi***



***Bridge: Assimilation of two cultures***



***Sai Reddy***

*Bridging a life between two cultures is difficult to navigate. The important thing is to keep a balance, it is important to make sure you know who you are and what is important to you. Many people get forced into the dual life and that causes them to have negative feelings about the way in which they feel "forced", to live a life that may seem foreign to them.*

*For me, I find pride in the way people from our Telugu community can come together and live our cultural life here just as we would if were living in India. We have created a second home for our selves, we have created another family for ourselves. It is a blessing to have such a large group of people that share the same cultural values as us, this close to us. We can appreciate India and our region, though we are thousands of miles away.*

*As I said earlier the most important part of being a part of two cultures is knowing that we*

*cannot have one without the other. . I have been a part of the community for some time now and I know how things work. I know that as a teenager it is even harder to find that equilibrium between the two lives and that both lives are equally important. I can speak Telugu and I can speak English, I can tell American jokes and I can throw punch lines in Telugu, I have American friends and I have Indian friends. I have found that balance and I have learned how to make it work for me. I have learned that it is not a problem but a gift to have both aspects of my life. Ultimately I want to share that in the end, it is simply important to know who you are as a person and what your priorities and values are.*

*-Sai Ashrith Reddy*

*Andhariki Namaskaram,*



***SriLasya Reddy***

*My name is SriLasya Reddy, and I am currently a Junior at Skyline High School. While I am finishing up my last couple years in high school, I am pursuing the IB Diploma and I also plan on endeavoring into Pre-Medicine as my major in college. Many people aren't surprised by my choice of career, in fact, they commended me on "making the right choice". Growing up in this country, it was instilled into me that there are only a limited number of career paths that could lead to success. Either you became an Engineer or you became a Doctor.*

*I faced the struggle of constantly being reminded that I had to work hard and get a 4.0 GPA in order to get into top universities and programs. Interestingly enough, my parents weren't the ones being too forceful. Outside of school, I have an affinity towards music. I have been trained in Carnatic singing, Carnatic violin, Kuchupudi dance, and Bollywood dance. As most high schoolers do, I volunteer (A LOT) and I am a part of many clubs and leadership groups. However, out of all of the things that I did, school and music were always most important. On my own accord, I was able to open doors for myself, and potentially make a future out of classical singing. As much as I loved to sing, my true passion was elsewhere. Though my choice to go into Medicine complies with what is approved of by society, I made this decision by myself. My passion is to help. This may sound cliché, but I promise, I am being completely genuine. Whenever there is a moment where help might be needed, I am always the first one to volunteer. This is a quality that I inherited from my parents. My parents never said no when it came to helping people. Whether it was a community event or if it was a family in trouble. My belief is that, doing well is always the best reward, especially when you can share the experience with others.*

*My involvement with WATS has also played a large role in who I am today. It was never just about volunteering or being in the spotlight on stage. Volunteering definitely helped me make a name for myself as a hard worker, but it was mostly about putting myself out there with my ideas and actions. WATS is a community of over 1000 people, who in a way, have all played a role in my appreciation for my culture. By being a part of these events, I learned that there is a time and place for everything.*

*Those times that I was criticized for either being too Indian or too American ended. Through*

*this organization, I have learned how to carry myself and portray myself in a respectful manner. I have learned to have a balance and appreciate the smaller things about my heritage. I always feel extremely uncomfortable writing essays like this, because all I do is talk about myself. I do believe there is something to be learned from me and my experiences. I grew up in this country. I know what its like to feel like you don't belong. I have been in situations where I have been criticized for either acting "too Indian" or "too American". Finding that balance is what has helped me to build my confidence as an Indian-American teenager in this country. It's not all about the GPA or the extracurricular activities. I never started anything for the sake of putting it on my college application. Everything I did, I started based on interest and intrigue. In this country, especially, there is a possibility for anyone to prosper while pursuing their dreams.*

*In Malcolm Gladwell's novel, Outliers, there are examples of individuals who have made it in the world through sheer hard work and determination (regardless of their chosen profession). I have friends that are going to become professional dancers post-graduation. I know others who want to be the next Bill Gates or Steve Jobs. My advice to all of the kids out there: Aspire to be what you WANT to be. Don't settle for doing something solely to make others happy. If society won't approve of our hopes or dreams, follow them anyway. Just by fulfilling your aspirations, society will have to learn to accept that what you are doing is okay. Most importantly, re-evaluate what YOU think success is. Don't devalue yourself by making your end goal "success" (what society thinks is success). Make your end goal something that gives you happiness and contentment. To me, success isn't just about making a ton of money, it's about making myself happy and helping others. Even if your dreams aren't approved of by society, do what makes you happy. In the end, your power will shine through as you make your mark on the world as strong individuals.*

*As Albert Einstein once said, "Strive not to be a success, but rather to be of value."*

*ముఖ్య గమనిక: అడగగానే తమ అలోచనలు, ఆకాంక్షలు మనతో తమకి పరిచయమున్న భాషలో పంచుకున్న ఈ పిల్లలను ప్రోత్సహించడానికి వారి రచనలను యధావిధిగా ప్రచురిస్తున్నాము .*

## ఉగాది వేళ

జీవితం అనే పుస్తకం లో గతమనే నిన్నటి పేజిని

ఊహకయిన అందని రేపటి పేజిని

పదిలంగా దాచిపెడుతూ వచ్చెను మన్మధ నామ సంవత్సరం

కాంతివంతంగా

కొత్త ఆశలను చిగురింప చేస్తూ

కొత్త ఊహలకు ఊపిరి నింపుతు

కొత్త సంవత్సరం వచ్చెను నిత్య నూతనంగా

అనురాగ ఆప్యాయతలను అలంకరించుకొని

కుల మత వర్గ అసమానతలను తొలగించుకొని

స్నేహ భావాన్ని పెంపొందించుకొని

మనసారా ఆస్వాదిద్దాం ఈ ఉగాదిని

చిరు నవ్వులతో వెలిగే చిరు దివ్వెగ!

**ఇట్లు**

**మనస్వి ప్రతికంటం**



# క్లారిటీ భార్య- క్వాలిటీ సర్వెంట్

- సృజన బాబు

'ఏమండీ! ఏమండీ!'

సుమ గట్టిగా పిలుస్తున్నది. భర్త ఎంతకీ పలకడం లేదు. 'ఏమండీ!' భార్య మళ్ళీ గోముగా పలకరింపు. 'ఏంటి సుమా! ఈ వేళ ఇంత ప్రేమగా పలకరింపులు సుమా! కొంపదీసి నా పర్సుకు టెండర్ పెట్టడం లేదు కదా! పక్కింటి పిన్నిగారు నెక్లెసు కొన్నారా? ఎదురింటి ఆంటీజీ పట్టుచీర చూపెట్టిందా?' అనడిగాడు రాజు భయభయంగా.

'అవేమీ కాదులేండి. ఆ మాత్రం భాగ్యానికి మిమ్మల్నింత అడుక్కోవాలా! కావాలనిపిస్తే నేనే కొనుక్కోనా?' అని మూతి మూడు వంకర్లు తిప్పుకుంది సుమ.

సుమకి ప్రతి పనిలో క్లారిటీ కావాలి. ఆ క్లారిటీ చాలు రాజు బుర్ర బూజు వదలడానికి. 'సరేలే! ముందు కాసిని కాఫీ నీళ్ళు నా మొహాన తగలేయ్! ' అని విసుక్కున్నాడు రాజు.

'కాఫీ స్ట్రాంగుగా ఉండాలా? లైట్ గానా?' సుమ క్లారిటీ కోసం అడిగింది.

'స్ట్రాంగుగానే తగలడు. బుర్ర బద్దలయిపోతున్నదిక్కడ' రాజు చిరాకు.

'షుగర్ వేయాలా? వద్దా?'- క్లారిటీ కోసం ప్రశ్న,

'వెయ్యవే!' '

'కప్పుతోనా? గ్లాసుతోనా?'

రాజు కోపం నసాళానికి అంటింది' గంగాళంతో తీసుకురా! అందులో పడి ఈతకొడుతూ తాగుతాను' అని కేకలేయడం మొదలు పెట్టాడు.

'ఎందుకండీ అంతలా అరుస్తారు. చుట్టుపక్కల వాళ్ళు చూస్తే ఏమనుకుంటారు? మీకు తెలుసు కదా నాకు అన్నింటిలో క్లారిటీ కావాలనీ! ముందే అన్నీ వివరంగా చెప్పేస్తే ఇప్పుడూ రొప్పులూ.. రోజటాలూ ఉంటాయా ఏమిటీ?"సంతోషించాలే అమ్మగారి తెలివికి. నీ క్లారిటీ పిచ్చితో నాకు మెంటల్ తెప్పిస్తున్నావ్. కాఫీ రడీగా ఉంచు. స్నానానికి వెళ్ళొస్తా!'అంటూ బాత్ రూములోకి దూరిపోయాడు రాజు.. మళ్ళీ భార్యామణి క్లారిటీ వంకతో ఇంకేం క్లాసు పీకుతుందేమోనని జంకుతూ.

ఇంతలో ఫోను మోత.. అదే పనిగా! 'అబ్బబ్బ.. ఈ వేళప్పుడెవరు చెప్మా?' ఫోనందుకుంది సుమ. 'హలో !'

'హలో.. రాజు గారున్నారాండీ?' ఫోనులో ప్రశ్న.

'ఏ రాజు గారండీ?' సుమ విచారణ.

'రామరాజు గారండీ. వారితో కాస్త మాట్లాడాలి'

'ఎంత సేపు మాట్లాడతారండీ? ఐదు నిమిషాలా? పది నిమిషాలా? పావు గంటా? అరగంటా?'

'మీరెవరు? ఆయనతో పర్సనల్గా మాట్లాడాలండీ'

'పర్సనలా? అర్జెంటా? ఒక గంట తర్వాతైనా మాట్లాడ వచ్చా?'

'తల్లీ! తమరెవరో కానీ.. నా తల తిరుగుతోంది ఇక్కడి మీ ప్రశ్నలకి సమాధానాలు చెప్పలేక.

సిబిఐ వాళ్లక్కూడా ఇన్ని ప్రశ్నలు తట్టావు కదమ్మా. పొద్దున్నే నన్ను తింటున్నారు"

"తింటున్నానా? ఫ్రై చేసుకొనా? పచ్చిగానా? ఎలా తింటున్నాను సార్ మిమ్మల్ని?'

'ఓరి నాయనోయ్! నేను ఫోను చేసింది మా రాంరాజుగాడి కొంపకా? ఆ యమధర్మారాజుగారి క్యాంపుకా! ఫోను పెట్టేస్తున్నాను తల్లోయ్..బతికుంటే మళ్ల ఎప్పుడైనా మా రాజుగాడిని కలవకపోను' ఫోను కట్టయింది.

'ఏంటో లోకం! ప్రతిదానిలో కచ్చితంగా ఉండాలని అంటారు. అలా ఉండటానికి ట్రై చేస్తుంటే ఇలా పెడబొబ్బలు పెట్టేస్తుంటారు! భర్త బాత్ రూంనుంచి బైటికి రాగానే కాఫీ అందిస్తూ పక్కన కూర్చుని నింపాదిగా

అంది' ఏమండీ! మనం అర్జంటుగా ఒక పనిపిల్లను పెట్టుకోవాలండీ! ఇందాక ఆ మ్యాటరే కదిలించబోతే మీరే టాపిక్కుని ఎటెటో డైవర్టు చేసిపారేసారు'పనమ్మాయా? నీ క్లారిటీకి తట్టుకోలేక ఎంతమంది వచ్చి పోయుంటారంటావు ఈ ఆరు నెలల్లోనే. నీ క్లారిటీపిచ్చి ఇండియాలో ఎంత దూరం పాకిపోయిందో నీకు తెలీడం లేదు సుమా!'

'తెలుసండీ! అందుకే ఈ సారి ఓ అమెరికన్ నానీతో ఎక్స్పెరిమెంటు చేయబోతున్నా! మా ఫ్రెండు పంపిస్తున్నది. ఒబామా దగ్గర పనిచేసిందట.అలాగని సర్టిఫికేటు కూడా ఉందట తన దగ్గర. మీరు దగ్గరుండండి. మరీ యూఎస్ టైపు ఇంగ్లీషంటే నాకు క్లారిటీ వస్తుందో రాదో. మీరు హెల్పు చేద్దురుగాని'

'అదీ సంగతి! ఎన్నడూ లేనిది ఇల్లు ఇంత నీట్ గా ఉందేమిటి చెప్మా అని వచ్చినప్పుడే అనుమానం వచ్చింది. ఒబామాగారు వచ్చినప్పుడు మోదీ గవర్నమెంటు చేసినదానికన్నా ఎక్కువ హంగామానే చేసినట్లున్నావే!'

'ఆ వెటకారాలకేం తక్కువ లేదు.ముందా అడ్డ పంచె విప్పేసి లోపల మా తమ్ముడు పంపించిన సూటు పెట్టాను.. వేసుకు రండి. దొరసానమ్మని పనిలో పెట్టుకుంటున్నప్పుడు మనమూ దానమ్మ మొగుడులా ఉండకపోతే తేలిపోతాం.. దాని ముందు.'అంటూ బలవంతంగా భర్తను గదిలోకి తోసేసింది.

సూటుబూటులతో బైటికి వచ్చిన రాజు 'ఆకలిగా ఉందే! ముందు కాస్త ఎంగిలి పడకపోతే కళ్ళు తిరిగి పడిపోయేటట్లున్నాను'అని మొత్తుకున్నాడు.

'అబ్బబ్బ.. కాస్త ఓపిక పడ్డురూ! ఇప్పుడు కిచెన్లోకి పోతే వెయ్యి రూపాయల ఫేసియల్ మొత్తం నాశనమై పోతుంది.' అని బ్రతిమాలుకుంది సుమ.

పనమ్మాయి కోసం వెయ్యి రూపాయలు తగలేసి ఫేసియల్ చేయించుకున్న భార్యామణినేమనాలో తెలీక.. ఏమంటే ఏమవుతుందో అర్థం కాక చార్లీ చాప్లిన ఫేసుకుని సైలెంటుగా కూర్చుండిపోయాడు రాజు.

'ఎట్టకేలకు కాలింగు బెల్ మోగింది. సుమ వెళ్ళి తలుపు తీసింది. చాలా స్టైల్గా ఉన్న ఓ ఆడవిగ్రహం. బాబ్డ్ హెయిర్.. పొట్టి గౌన్.. కళ్ళకు గ్యాగుల్సు.. చేతిలో ఆపిల్ ఐ ఫోన్!'హై గైస్! హౌ డూ యూ డూ! మి.. అమెరికన్ నానీ.. మై నేమీజ్ మిస్ చించిం. హోమ్ కీపర్ కావాలని అప్లికేషన్ పెట్టుకున్న.. షుమా.. ఐ మీన్ మిస్సెస్ షుమా రాజ్ మీరేనా?'

'యెస్.. యెస్.. ప్లీజ్..కమిన్' అని తబ్బిబ్బయిపోతూ తలుపు పూర్తిగా తెరిచి పక్కకు తప్పుకుంది సుమ. మిస్ చించి సోఫాలో కూలబడిన తరువాత కాస్త ధైర్యం చేసుకుని అడిగింది సుమ' మా ఫ్రెండు పంపించినామె పేరు ఇంకాస్త పొడుగ్గా ఉందే?'

'ఓ అదా! అదీ నా పేరే. చింతపిక్కల చింపిరమ్మ. అమెరికా వెళ్లిన తరువాత పేరు మారింది. చించిం. నాకంతా క్వాలిటీ కావాలి.' అంది చించిం.

'క్వాలిటీ అంటే ఏంటి చించిం గారూ?' అడిగింది సుమ.

'చెప్తాను. నేను మార్నింగు బెడ్ కాఫీ తాగుతాను. హెరిటేజ్ మిల్క్ తో మాత్రమే తయారు చేసిన కాఫీ. మీరు మీకు ఏ మిల్కు వాడుకున్నా నాకు మాత్రం కంపల్సరీగా హెరిటేజ్ బ్రాండు తేవాల్సుంటుంది. అందులో బ్రూ ఇన్స్టంట్ కాఫీ పొడరు మాత్రమే బ్లెండ్ చేయాలి. క్వాలిటీ విషయంలో నో కాంప్రమైజేషనా దగ్గర.'

'ఇంకా ఏమిటి తల్లీ తమరి కోరికలు?' వ్యంగ్యంగా అడిగాడురాజు.

'నో.. అయామ్ నాట్ తల్లీ! అలా పిలిస్తే నాకు ఇన్సల్టుగా ఉంటుంది'అంది కోపంగా మిస్ చించిం.

సర్ది చెప్పింది సుమ. కొద్దిగా శాంతించి మళ్ళీ తన కోరికల చిట్టా విప్పడం మొదలు పెట్టింది మిస్ చించిం.'మీ ఇంట్లో ఏ టీవీ ఉన్నా .. నేను మాత్రం సోనీ బ్రాండ్.. లేటెస్టు వర్చువల్.. త్రీ డి మోడల్లో మాత్రమే టెలుగు సీరియల్సు చూస్తాను. స్మార్ట్ టీవీలో పిక్చర్ క్వాలిటీ బైటి టెంపరేచర్ని బట్టి మారుతుంటుంది కాబటి క్వాలిటీ పిచ్చగా ఉంటుంది. రోజుకు ఆరు గంటలు తగ్గకుండా నేను టీవీ చూడాలి. లేకపోతే నాకా రోజు నిద్ర పట్టదు. టీవీ చేసే టైంలో నన్నెవరూ డిస్టర్బ్ చేయకూడదు.'

'మరి పనెప్పుడు చేస్తారు మిస్ చించిం తమరు' కోపాన్ని అణుచుకుంటూ అడిగింది సుమ.

'పనా? అదెంత సేపు! మీరు వాషింగ్ మిషన్లో బట్టలు వేస్తారు. నేను డ్రయ్యర్లో వేస్తాను. మీరు డిష్ వాషర్లో అంట్లు పడేస్తారు. అవి తీసి పెడతాను. ఆనక మీకు తీరిక ఉన్నప్పుడు తుడిచి సర్దుకోవచ్చు. అన్నట్లు మీ ఇంట్లో మాడ్యులర్ కిచెన్ ఉంది కదా! అది లేకపోతే నాకు కాలూ చెయ్యీ ఆడదమ్మా! స్విఫ్ట్ కారే కదా మీది.మార్నింగు వాకుకి దాన్లో వెళితేనే నాకు రిలాక్సయినట్లు ఉండేది. క్వాలిటీ..క్వాలిటీ ఇంపార్టంటు నాకు. అందులో కాంప్రమైజేషను కుదర్దు కాక కుదర్దు . పార్కింగు స్పాట్ అద్దంలా ఉండాలి నాకు.'అంటూ దర్పంగా చెప్పుకుపోతోంది మిస్ చింపిరమ్మ.

'ఇవి చాలా ? ఇంకా ఏమన్నా డిమాండ్లు మిగిలి ఉన్నాయా మాడం చింతపిక్కల చింపిరమ్మ గారూ!' ఎంత వద్దనుకున్నా వెటకారం దాగ లేదు సుమ స్వరంలో.

'నాకు తొమ్మిది లోపల డ్యూటీ అంటే చెడ్డ చిరాకు. నేను వచ్చేసరికి వెజిటబుల్సన్నీ ఒకే సైజులో నీటుగా కట్ చేసి పెట్టుండాలి.అన్నట్లు ఆలివర్ ఆయిల్తోనే నేను తాళింపులు వేస్తాను. మీ హెల్త్ ఎలా ఉన్నా ముందు నా హెల్త్ చూసుకోవాలి కదా! ఫిజిక్ మెయింటనెన్సుకి చాలా ఇంపార్టెన్సు ఇస్తాను నేను. డైలీ జిమ్లో ఎక్సర్ సైజులు కంపల్సరీ. జీరో సైజు కోసం మా బాయ్ ఫ్రెండు గోల పెడుతున్నాడు. ఇంట్లో ట్రెడ్ మిల్ లేకపోతే అర్జంటుగా ఆర్డరివ్వండి. మినిమమ్ ఒన్ అవర్ అన్నా వాకింగ్ చేయకపోతే స్లిమ్ నెస్ తగ్గిపోతుంది."ఇంతకీ తమరు సాలరీ ఏ మాత్రం ఎక్స్పెక్టు చేస్తున్నారో.. అది చెప్పలేదు !' అడిగింది సుమ. రాజు గుండెలు దడ దడ కొట్టుకుంటున్నాయి. 'ఎంతో లేదు లేండి. యూఎస్ లో ఉన్నప్పుడు వీక్లీ ఫిఫ్టీ కె సంపాదించేదాన్ని. ఇక్కడ ఎంత లేదన్నా కనీసం ట్వంటీ థౌజండన్నా ఉండాలి.'

చింపిరమ్మ కాన్ఫిడెన్సుకి నోరు వెళ్ళబెట్టడం సుమ వంతయింది. గజ గజా వణుకుతున్నాడు పాపం రాజు.

'క్వాలిటీ కావాలంటే ఆ మాత్రం తట్టుకోవాలి మరి. ఒబామా వైట్ హౌస్ సర్వెంట్ అంటే సెంటుకి.. పెన్నీకి వస్తారా?'క్వాలిటీ అంటారు. సాలరీ వింటే కళ్ళు తేలేస్తారు. ఇంకా క్లారిటీగా చెప్పాలంటే..'

'నీ క్లారిటీకి నీకూ ఓ దండం మహాతల్లీ! వెంటనే ఇక్కణ్ణుంచీ కదలక పోయావో మెంటలాస్పటలుకి ఫోన్ చేయాల్సొస్తుంది' గయ్యిమంది సుమ.

'ఓకే. వద్దంటే జబర్దస్తీ ఏం లేదు. నాలాంటి క్వాలిటీ హోమ్ అసిస్టెంట్లకు ఎంప్లాయిర్సు దొరక్కపోరు. ఇండియా పి.యం స్వచ్ఛ భారత్ అంటున్నారు. ఒబామా సర్టిఫైడ్ అంటే ఆయనే నెత్తిన పెట్టుకుంటారు' అంటూ లేచి వెళ్ళిపోయింది వాలెట్ బ్యాగ్ తిప్పుకుంటూ.

'అమ్మయ్య' అని గట్టిగా ఊపిరి పీల్చుకుంది పాపం సుమ,

'సందు దొరికింది కదా అని రాజు ఉపన్యాసం అందుకున్నాడు' చూసావా? నీ క్లారిటీ పిచ్చి ఎంత చేసిందో! నీ క్లారిటీకే ఒక వంక ఇక్కడ నోరు పీకుతుంటే.. ఇలాంటి క్వాలిటీ పిచ్చోళ్ళతో ఇల్లు గుల్ల కూడా ఐపోతుంది. వివరంగా చెప్పడం మంచి అలవాటే గాని.. మరీ విడమర్చి చెపితే ఏదైనా వినటానికి ఎబ్బెట్టుగా ఉంటుంది. క్వాలిటీ అంటే ఉన్నంతలో మంచి సరుకును ఎంచుకోవడానికి.. అతికి పోయి ఉన్నదంతా ఊడగొట్టుకోమని కాదు. ఇంకా నీకు క్లారిటీగా చెప్పాలంటే..'

ఠక్కుమని రాజు నోరు మూసేసింది సుమ' ఇంకేం చెప్పద్దు. ఈ రోజునుంచి నాకు ఏ క్లారిటీ అక్కర్లేదు. ఇంట్లో ఒక్కదాన్నే ఉంటున్నాను. ఈ కాస్త పని నేనే చేసుకుంటే సరిపోతుంది. మరీ కష్టమనిపిస్తే తోడు మీరు ఉండనే ఉన్నారాయ". ఆ మాటన్నావూ బాగుంది. ఆడుతు పాడుతు పని చేస్తుంటే అలుపు సొలుపు లేదుగా' అని రాజు హుషారుగా పాటందుకోగానే ఫకాల్మని నవ్వందుకుంది సుమ.

**- సృజన బాబు**




# కంప్యూటర్ ఏ జండర్ ?

-వీణ గోలి

ఒక క్లాసులో టీచర్ ఇంగ్లీష్ పాఠాలు చెపుతూ ప్రతి వస్తువుకీ లింగం ఉంటుందని ఉదాహరణలు చెబుతుంది. ఇల్లు స్త్రీలింగం, పెన్సిల్ పుంలింగం అని చెపుతుండగా ఒక విద్యార్థి లేచి కంప్యూటర్ ఏ లింగం అని అడిగాడు. అప్పుడు టీచర్ ఆడపిల్లల్ని, మగపిల్లల్ని రెండు గ్రూపులుగా విభజించి మీరే చెప్పండి దాన్ని ఏ లింగంలో చేర్చుదామో అంది. అందుకు నాలుగు కారణాలు కూడా చెప్పమంది.

మగపిల్లలు అది ఖచ్చితంగా స్త్రీలింగానికే చెందుతుంది అని ఈ కారణాలు చెప్పారు:



1. దాని అంతర్గత తర్కం (Internal logic) దాని సృష్టికర్తకు తప్ప ఇంకెవ్వరికీ అర్థం కాదు.

2. ఇతర కంప్యూటర్లతో అది ఉపయోగించే భాష కూడా అంతే, ఎవరికీ అర్థం కాదు.

3. ప్రతి చిన్న పొరపాటును కూడా లాంగ్ టర్మ్ మెమరీలో స్టోర్ చేసి  పెట్టుకుని అవసరమయినప్పుడు బయటకి తీస్తుంది.

4. ఒక దానికి కమిట్ అయితే,  దానికి సంబంధించిన ఉపకరణాల కోసం జీతంలో సగం ఖర్చు పెట్టిస్తుంది.

కాని ఆడపిల్లలు ఒప్పుకోలేదు. కంప్యూటెర్ ఖచ్చితంగా పుంలింగానికే చెందుతుందని అన్నారు.  దానికి వారు చెప్పిన కారణాలు:

1. దానితో ఎ పని చేయించాలన్నా చాలా స్విచ్ లు  ఆన్ చేసి ఓపికగా ఎదురుచూడాలి.

2. ఎంతో సమాచారం  ఉంచుకుని కూడా స్వంతంగా ఆలోచించలేదు.

3. అది సమస్యల పరిష్కారం కోసం ఉన్నా చాలాసార్లు అదే  సమస్యగా మారుతుంది.

# గృహ వైద్యం

-సరళ బులుసు

1. పంటి నొప్పికి ఉప్పు చక్కటి పరిష్కారము.

2.  వెల్లుల్లి, ఉసిరికాయ,నిమ్మ రక్తపోటు తగ్గించడానికి ఉపయోగపడతాయి.

3. పంటి నొప్పి నివారణకు ఉప్పుతో గార్గెల్ చెయ్యాలి. అలాగే కొంచం కర్పూరం దంతాల మీద పెట్టి ఉంచినా నొప్పి తగ్గుముఖం పడుతుంది.

4. అజీర్తి పోవటానికి ఉప్పు, వాము సమపాళ్ళలో కలిపి ప్రతి రెండు గంటలకు ఒకసారి తినాలి.

5. బాగా జలుబు చేసినప్పుడు, ఒక స్పూను జీలకర్ర నేతిలో వేయించి, దానికి ఒక టేబుల్ స్పూను మిరియాల పొడి, కొద్దిగా పసుపు కలిపి ఒక నిమిషం వేయించాలి. ఆ పొడిని వేడి అన్నంలో కలుపుకుని తినాలి.

నా బ్లాగు http://gruhavaidyam.blogspot.com లో ఇంక చాల చిట్కాలు ఉంటాయి.



# ఆరుద్ర కూనలమ్మ పదాలు

-సేకరణ మహతి రెడ్డి

భాగవతమున భక్తి
భారతమున యుక్తి
రామ కథ యే రక్తి
ఓ కూనలమ్మ

ఆలి కొన్నది కోక
అంతరిక్షపు నౌక
అంతకన్నను చౌక
ఓ కూనలమ్మ

చెరకు రసముల వూట
చిన్మయత్వపు తేట
యోగి వేమన మాట
ఓ కూనలమ్మ

కొత్త పెండ్లము వండు
గొడ్డు కారము మెండు
తీపియను హస్బెండు
ఓ కూనలమ్మ

సర్వజనులకు శాంతి,
స్వస్తి,సంపద, శ్రాంతి
నే కోరు విక్రాంతి
ఓ కూనలమ్మ

కొంటె బొమ్మల బాపు
కొన్ని తరముల సేపు
గుండె వుయ్యెల నూపు
ఓ కూనలమ్మ

అతడు- ఆమెల పైటు
ఆతివ చాన్సులు బ్రైటు
ఆడదెప్పుడూ రైటు
ఓ కూనలమ్మ

ఆశ పెరిగిన వాడు
అహము పెరిగిన వాడు
తనకు తానే కీడు
ఓ కూనలమ్మ

పొరుగు దేశము లిచ్చు
పుల్ల- ఇజముల మెచ్చు
మూర్ఖ మెప్పుడు చచ్చు
ఓ కూనలమ్మ

మనసు తెలుపని భాష
మంచి పెంచని భాష
ఉత్త సంద్రపు ఘోష
ఓ కూనలమ్మ

భార్య పుట్టినరోజు
భర్త మరచిన రోజు
తగ్గెననుకో మోజు
ఓ కూనలమ్మ

తాను మెచ్చిన కొమ్మ
తళుకు బంగరు బొమ్మ
వలపు గుడ్డి కదమ్మ
ఓ కూనలమ్మ






# మిణుగురులు తో నా ప్రయాణం -అయోధ్య కుమార్ క్రిష్ణంశెట్టి

చిన్నప్పటినుంచి నాకు సినిమాలంటే విపరీతమైన ఇష్టం . నేను పుట్టింది పెరిగింది విశాఖ పట్టణంలో. మైరైన్ సైన్సు లో మాస్టర్స్ డిగ్రీ పూర్తయ్యాక అమెరికా వెళ్ళాను. అక్కడ సాఫ్ట్ వేర్ రంగంలో నా ఉద్యోగ జీవితం మొదలైంది. అది నా ఇష్ట పూర్వకంగా ఎన్నుకున్న వృతి కాదు. అమెరిక వరల్డ్ ట్రేడ్ సెంటర్ మిద దాడి, అక్కడి ఆర్థిక వ్యవస్థ పతనమైన సమయంలో నా ఉద్యోగం పోయింది. ఇంకో ఉద్యోగం కోసం వెతుకుతున్న సమయంలోనే పోర్ట్ ల్యాండ్ లోని నార్త్ వెస్ట్ ఫిల్మ్ సెంటర్ లో చదువుకొనే అవకాశం వచ్చింది. O.P.B టెలివిజన్ లో ఒక సంవత్సరం పని చేశాను . నేను తాయారు చేసుకున్న కధలతో కో ప్రొడ్యూసర్ , డైరెక్టర్ గా పోర్ట్ ల్యాండ్ లో రెండు లఘు చిత్రాలను తీశాను.

2010 లో భారతదేశం వచ్చేసాను. ప్రైవేటికరణతో మధ్యతరగతి వర్గానికి పెనుభారంగా మారిన విద్యా వ్యవస్థ మిద సినిమా తీద్దా మనుకున్నాను. ఈ విషయం మీద చాలా పరిశోధన చేశాను. దాదాపు సగం స్క్రిప్ట్ కూడా రాసాను( ఇది ఎప్పటికైనా నేను పూర్తి చెయ్యవలిసిన ప్రాజెక్ట్ ). ఆ సమయంలోనే అంధ విద్యార్థుల జీవితానికి సంబంధించిన ఒక కధ నా ముందుకు వచ్చింది. ఈ కధ నన్ను బాగా కదిలించింది. మొత్తము ఆంధ్ర ప్రదేశ్ లోని (అప్పటికి ఉమ్మడి రాష్ట్రం) అంధుల పాఠశాలలు , అనాధ శరణాలయాలను అధ్యయనం చేశాను. వారి రోజువారీ జీవితంలో కనీస వసతులు కూడా లేకపోవడం నా మనసును చాలా కలచివేసింది. అది ఎప్పటికి మరుపురాని అనుభవం. ఒక మార్పుకోసం ప్రయత్నం మొదలవ్వాలి . అది ఎవరితోనైనా ఎక్కడినుంచైనా జరగాల్సిందే . అందుకే నా ప్రయాణం అటువైపు సాగించాను.

నేను ఇంతకుముందే బోస్టన్ లోని పెరికేన్స్ స్కూల్ ని చూసి వున్నాను . అక్కడి స్టూడెంట్స్, ప్రొఫెసర్స్ తో నాకు చాలా సన్నిహిత సంబంధముంది. కెమెరా వాడకం లో చాలా లోతైన మెళుకువలు పాటించే వాళ్ళు . సాధారణంగా కళ్ళున్న వాళ్ళు ఒక దృశ్యాన్ని ఏ విధంగా చిత్రికరిస్తారో ఆ విధంగానే తీసేవారు. వాళ్ళు వాడిన మేళుకువలనే "మిణుగురులు " సినిమాలో వాడాను . అదే ఈ కధకు ప్రధాన అంశం.




అంధుల పాఠశాలలు , అనాధ శరణాలయాల పిల్లలతోనే సినిమా తీస్తే, అక్కడి సమస్యలను తెలియజేసే ప్రతినిధులు వాళ్ళే అవుతారు కదా అని నా ఉద్దేశం. ఏ. పి లో వున్న అన్ని వసతి గృహాల నుంచి సహజ ప్రతిభ గలిగిన 40 మంది పిల్లల్ని ఎంపిక చేశాను. అప్పటికే ఈ సినిమాలో ముఖ్య పాత్ర లను పోషించే (చూపున్న) నటీనటుల ఎంపిక అయిపోయింది . 2011 నుంచి ఈ సినిమా కి సంబంధించిన ముందస్తు నిర్మాణ పనులు ప్రారంభించాం. అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన సాంకేతిక నిపుణులు ఈ సినిమాకు పని చేసారు. దాదాపు 90 రోజులు ఈ సినిమా నిర్మాణ పనులు సాగాయి .

మిణుగురులు సినిమా నిర్మాత దర్శకుడిని నేనే. ప్రముఖ నటి నటులు ఆశిష్ విద్యార్థి , రఘువీర్ యాదవ్ , సుహాసిని మణిరత్నం ప్రముఖ పాత్రలు పోషించారు. ఒక సినిమాలోనే 40 మంది అంధ బాల బాలికలు నటించడం భారతదేశ సినీ చరిత్ర లోనే మొట్టమొదటి సారి. సినిమా నిర్మానంతర పని పూర్తయ్యాక థియేటర్ కి తీసుకెళ్ళడానికి నాకు సంవత్సరం పట్టింది. చివరికి దాసరి నారాయణ గారు మా సినిమా చూసి ముందుకొచ్చారు ,"ఇంత మంచి సినిమాని

జనం ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నాన్ని నేనే చేస్తానని "సిరి మీడియా" ద్వార సినిమా విడుదల చేసారు. అన్ని సమస్యలను అధిగమించి దాసరిగారి అండతో జనవరి 24.1 .2014 లో సినిమాని విడుదల చేయగలిగాను. సినిమాకి చాలా మంచి ప్రసంసలు వచ్చాయి. జాతీయ పత్రిక హిందూ, టైమ్స్ అఫ్ ఇండియా హై రేటింగ్స్ ని ఇచ్చాయి.

మిణుగురులు కచ్చితంగా చూడదగిన సినిమా అని హిందూ పత్రిక అంటే ,తెలుగులో మంచి నైపుణ్యం కలిగిన అరుదైన సినిమా అని టైమ్స్ అఫ్ ఇండియా పత్రిక అన్నది. ప్రొఫెసర్ హరగోపాల్ గారైతే ఉత్తరాఖాండ్ లో ఉన్న ఐఏఎస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ముస్సోరీ లో పాఠ్యాంశం గా ఈ సినిమాని పెట్టాలి అన్నారు. ఇది నాకు చాలా పెద్ద ప్రశంస.

ప్రముఖ నటుడు చిరంజీవి గారు మా "మిణుగురులు" సినిమా చూసి ప్రశంసల జల్లు కురిపించారు. వీడియో ప్రతినిధు లతో 20 నిమిషాల పాటు సినిమా గురుంచి మాట్లాడారు. కధలోని సున్నితత్వం తనను ఎలా కదిలించిందో చెబుతూ , ఈ సినిమా కున్న బలాబలాలను వివరించారు. శేఖర్ కమ్ముల గారికి ఈ సినిమా చాలా నచ్చింది. దీనికి మంచి ప్రమోషన్ కూడా చేసారు. ప్రతి స్కూల్లో, కాలేజిల్లో తప్పక చూపించ దగిన సినిమా అని అన్నారు. రమేష్ ప్రసాద్ గారు, Dr.డి.రామానాయుడు గారు, ఇంకా అనేకమంది సినీ ప్రముఖులు ఈ సినిమా చూసి ప్రశంసించారు. వీరితో పాటు సామాజిక, రాజకీయ ప్రముఖులైన p.o.w సంధ్య, ప్రొ || హరగోపాల్, C.P.I నారాయణ , కేంద్ర మంత్రి Dr. పురందేశ్వరి గార్లు ఈ సినిమాని చూసారు.

మిణుగురులు సినిమా విడుదలకు ముందు ఆ తరువాత దాటిన మైలురాళ్ళు. (ఈ ప్రయాణం ఇంకా సాగుతూనే వుంది).

87 వ ఆస్కార్ అవార్డ్స్ లో ఉత్తమ చిత్రం తో పాటుగా మిగత అన్ని వార్డ్స్ కి మిణుగురులు సినిమా పరిగణలోకి తీసుకొనబడింది. మిణుగురులు సినిమా 9 వ బెంగుళూరు ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్ లో "బెస్ట్ ఇండియన్ సినిమా" అవార్డు ను గెలుచుకుంది. 18వ ఇంటర్నేషనల్ చిల్డ్రెన్ ఫిలిం ఫెస్టివల్ లో ఇప్పటివరకు పోటిలో వున్న ఒకే ఒక తెలుగు సినిమా మిణుగురులు.

2013 చెన్నై లో జరిగిన ఇంటర్నేషనల్ ఎబిలిటీ ఫిలిం ఫెస్టివల్ తో పటు కలకత్తా లో జరిగిన ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ తో పాటు మరో ఆరు ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్స్ లో అధికారికంగా ఎంపిక అయింది . ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్ అఫ్ ఇండియా (గోల్డెన్ ఎలిఫెంట్)తో పాటు ఈ సినిమా ఏడు ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్స్ లో ఎంపిక అయింది.

ఈ సినిమా సమాజానికి ఒక నూతన దిశ నిర్దేశం చేయాలని నా కోరిక. సానుకూల ధోరణి లో వారి సమస్యలను పరిష్కరించాలి. సమాజంలో తోటి మనుషుల స్థితి గతులను తెలుసుకోవడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత, అప్పుడే వారి పట్ల సానుభూతి ని చూపగలం, చేయుతను అందించగలం.

**—మీ అయోధ్య కుమార్ క్రిష్ణంశెట్టి**



Prasanti Fashions
1gram Fashion Jewelry
Prasantifashions@gmail.com
503-954-4957 or 626-771-3972
www.facebook.com/prasantifashions

Enrichment Science Classes
For 6th to 8th Grade in Physics, Chemistry and Life Sciences
Homework Help for High School Math and Sciences
Contact: Dr. Aruna Turaga
www.RedmondMathScienceHelp.com
RedmondMathScienceHelp@gmail.com

# దేశీ సూషీ కమామూషీ అనబడు ఆవకాయ జిజ్ఞాస

- ఊటుకూరి విజ్ఞానేశ్వర కుమార్



ముందస్తుగా ఒక చిన్న డొంక తిరుగుడు. ఒక రోజు ఒకరడిగారు, కమామీషు అన్న పదం ఎలా పుట్టింది ఏమిటి మీకు తెలుసా అని. అది తెలియలేదు గానీ, మాయా బజార్ సినిమా లో పింగళి వారనిపించినట్లు, 'ఎవరూ పుట్టించకపోతే కొత్త మాటలెలా పుట్టాయని' సూషీ కి లయ కలిసేటట్టుగా కమామూషీ అని పదం పుట్టించుకున్నాను. ఇక అసలు విషయానికొద్దాం.

అల్లుడికి బుద్ధి రావాలని మా అత్త గారు తిరగని తీర్థం లేదూ మొక్కని వేల్పూ లేదూ. అంటే ఏమీ లేదు లేండి, అల్లుడికి బుద్ధొస్తేనే గదా కూతురు కాపరం బావుండేది! ఇలా ఎన్ని నోములు నోచినా ఆవిడకి ఫలితం దక్కినట్లు లేదు గానీ అన్ని కొండలూ ఎక్కి దిగేటప్పటికి ఆవిడకి వీపు మాత్రం వికటించింది. దానికి చికిత్స సంపూర్ణ శయనం. అది వైద్యుల మాట. వైద్యో నారాయణో హరిహి. కానీ ఎందుకైనా మంచిదని అదేవిటయ్యా వరమీయకుండా ఇది ప్రసాదించావని నేరుగా నారాయణుణ్ణడిగితే, నేనే అస్తమానూ పడుకునుంటానూ నీకేమిట్టైందంటాడాయన పన్నగ శయనుడూ, శేష శాయీ మరి. ఆవిడ మంచమెక్కారని ఆ శలవా ఈ శలవా కలుపుకుని కొన్నాళ్ళావిడకి సహాయంగా వెళ్ళింది మా ఆవిడ. అంటే ఆవిడకి మాతృ సేవా యోగం, భవదీయుడికి స్వయంపాక యోగమనమాట.

Make lemonade when 'wife' throws a lemon at you అన్నట్లు, సరే ఇన్నాళ్ళు వెళ్ళిపోతోంది గదా ఈ సమయంలో వంట నేర్చుకుని కాలాన్ని సద్వినియోగం చేద్దామని ప్రణాళిక వేసుకున్నాను. వేసుకుని, 'రాకెట్లు, జెట్లు' ఎగిరే ఈ కాలంలో చందూరి మాలతీ దేవి గారి పాత చింత కాయ వంటలు కాకుండా కొత్త కొత్త విద్యలు నేర్చుకోవాలనన్న సంకల్పం కూడా చేసేసుకున్నాను. అంతే కాక ఆలస్యాదమృతం విషం అని చెప్పుకుని airport నుంచి తిరిగొస్తూనే Barnes & Noble కి వెళ్ళి కిలో కిలో బరువున్న ఓ ఫ్పది వంటల పుస్తకాలు పట్టుకొచ్చాను, ఆత్రమనండీ ఆబనండీ. పుస్తకాలు బ్రహ్మాండంగా ఉన్నాయ్ వంట చేయనక్కర లేదు, ఆ రంగు రంగుల బొమ్మల పేజీలు చింపేసుకుని తినేస్తే చాలుననిపించాయి ప్రతి ఒక్కటీనూ. దేనితో మొదలు పెడదామా నా కార్యక్రమం అని వాటిని మెల్లిగా తిరగేయ సాగాను. మొదటిది 'వెజిటేరియన్ థాయ్ కుకింగ్'. 'రాంకథా' గొప్పగా చెప్పుకునే వీళ్ళ వంట మనకి కొంచం దగ్గరగా ఉంటుందని. తీరా చూస్తే 'పడ్ థాయ్ గిడ్ థాయ్' అని పేర్లే తప్ప 'ఏమున్నది గర్వ కారణం' అనిపించింది. ప్రతి దాన్లోనూ వేరుశనగ పొడి వేసేస్తే సరి. దొండ కాయైనా బీరకాయైనా కూర కొంచం తమాషాగా ఉండాలంటే మా ఆవిడ దాన్లో శనగ పొడి వేస్తుంది దింపే ముందు. దాని బదులీ వేరుశనగ పొడి వేసేస్తే 'దొండ కాయ్' బదులు 'దొండ థాయ్' అని పోజు కొట్టేయచ్చు. సరే మరొకటి 'ఎక్జాటిక్ వేగన్ కుకింగ్'. ప్రతీదీ ఉడకబెట్టూ మాడబెట్టూనని తప్పిస్తే తాలింపూ లేదూ తలకాయా లేదూ ఇదేమీ రుచీ పచీ ఉండే వ్యవహారంలా లేదనిపించింది.

సరే మరొకటి తీశాను, 'సింపుల్ సూషీ' అట. మా అమ్మాయి సూషీ సూషీ అని ఓ పాటలు పాడేస్తుంటుంది, ఏమిటో దీని తడాఖా చూద్దామనిపించింది. తీరా చూస్తే అన్నం ముద్దలేనా అనిపించింది. కాదు దీన్లో కవిహృదయం ఏదో ఉండి తీర్తుంది అని పుస్తకం ముందున్న ఉపోద్ఘాతం చదవడం మొదలు పెట్టాను. సూషీకి వేల సంవత్సరాల చరిత్ర ఉందటా, ఆ శాస్త్రం ఒక సముద్రమటా దానినర్థం చేసుకోటానికి ఒక జన్మ చాలదటా ఏమిటేమిటో చాలా పొడుగున రాశారు. అసలు ఉత్త అన్నం ముద్దలకింత పొడుగు చర్చా? ఒళ్ళు మండింది కానీ ఇంకా ఏమిటి వ్రాశారో చదవాలనిపించింది. అసలు వాటికి పేర్లు పెట్టడమే ఒక శాస్త్రమట. ముద్ద గుండ్రంగా చుట్టే ఒక పేరటా, చతురస్రంగా చుట్టే ఒక పేరట. చిన్న ముద్దైతే ఒక పేరట, పెద్ద ముద్దైతే ఒక పేరట. ప్లేట్లో ఒక ముద్ద పెట్టే ఒక పేరట, పిండాలెట్టినట్లు మూడు ముద్దలెడ్తే మరోటట, వడ్డనాయనకి తప్పు పేరు చెప్తే ఎంతో నామర్దాట. అంతే కాక వీటిలో కొన్ని చాలా అపురూపమట అన్ని చోట్లా దొరకవట. ఒక రకం సూషీ ఐతే చాలా ప్రమాదం కూడానట, ఆ చేపని సరిగ్గా కోయక పోతే ఏకంగా పైకి టపా ఐపోతుందట. అక్కడెక్కడో 'యమ సూషీ' అని బోర్డు మీద పేరు చూశాను, అక్కడిలాటి వ్యవహారమే పెట్టారేమోననిపించింది. ఈ చేపల వ్యవహారం మనకెందుకూ అని కూరల సంగతి చూస్తే వంకాయ తో కూడ చేయ వచ్చునట. అంటే ఉప్పూ కారం పప్పూ తాలింపూ ఏమీ లేకుండా పచ్చి వంకాయ చాప చుట్టు చుట్టే దానికి ముద్ద ముద్దకీ మూడు డాలర్ల ముడుపు చెల్లించాలనమాట. బాగానే ఉంది సంబరం. ఈ పిచ్చి పచ్చి 'దేశీ సూషీ' బదులు దేశీ కూరలు చేసుకుంటే పోలా అనిపించింది.

అమితంగా ఆత్మ గౌరవం ఉన్న సంస్కృతీ, ఆర్థికంగా ఔన్నత్యం గల దేశం జపాన్ మరి. అలాంటి వాళ్ళు ఎన్ని కబుర్లు చెప్పినా ఓహో అలాగనా అనుకుంటామే గానీ, పొద్దురూ బడాయీ అని కొట్టి పారేయలేము. చెప్పాలంటే మనమూ చెప్పొచ్చు గొప్పలు.

ఉదాహరణకి ఒక్క ఆవకాయ మీద ఎన్ని కవితలు చెప్పొచ్చూ ఎంత చాట భారతం వ్రాయచ్చూ ఆలోచించండి. పానుగంటి వారన్నారు 'సాక్షి' వ్యాసాలలో ఒక చోట, "కొత్తావకాయ రుచిని వర్ణింప జాలిన కవి పుట్ట లేదూ పుట్టబోడూ ఇక పై పుట్టడూ" అని. ఎంత గొప్ప మాటో చూడండి. రుచి సరే సరి అసలు రకాలే ఎన్ని రకాల ఆవకాయలు పెట్టచ్చో ఒక్క మాటు ఆలోచించండి!

మామూలు ముక్కలావకాయ, గుత్తావకాయ. అంటే గుత్తి వంకాయ లాగా ఆవపిండి కూరి ఊర పెట్టారట. దీన్లో మరో మెలిక తూర్పావకాయ; దబ్బలం తో మామిడి కాయ కి కన్నం చేసి లోపల జీడినంతా తోడేసి లోపల ఆవపిండి కూరడం. మా (వేలు విడిచిన) పెదనాన్న గారొకాయనకి ఇది చాలా చాలా ఇష్టమట. చిన్న పిందెలావకాయ, జీడావకాయ. అల్లమావకాయ, బెల్లమావకాయ. గుంటూరు వాణ్ణి ఆ తీపి భరించ లేను కానీ అదీ ఒక రకమే మరి. శనగలావకాయ, పెసరావకాయ. కొన్ని జిల్లాల్లో శనగలు లేకుండా ఆవకాయ పెట్టనే పెట్టరట. ఆ శనగలే కొంచం ఎక్కువ కరివేపాకుతో కమ్మని తాలింపు పెట్టి వేస్తే అది కరివేపావకాయ. తురుమినావకాయ, ఉడకపెట్టినావకాయ. అంటే ముక్కల్లా కాకుండా తురిమి వేస్తారన మాట. అదీ ఉత్తగా వేయచ్చూ, ఉడక పెట్టీ వేయచ్చు. టిఫిన్లో నంజుకోడానికివి బాగా పనికొస్తాయి. ముక్కలు నూనె లో ఉడకపెట్టేటప్పుడు ఇంగువా మెంతి పొడి అదీ కలిపి ఊర పెట్టే అది ఇంగువావకాయ. అన్నింట్లోనూ వెల్లుల్లిపాయ వేస్తే ఒక పేరు పెట్టొచ్చు, వేయకపోతే ఒక పేరు పెట్టొచ్చు. వెల్లుల్లిపాయంటే గుర్తొచ్చింది. మా అమ్మ చెప్పేది రాజమండ్రి లో మా అమ్మమ్మ వెల్లుల్లి పాయలు దండలు దండలు గా గుచ్చి మరీ వేసేదట, ఆ దండల కోసం నా కంటే నాకని పోటీలు పడే వారట తనూ మా మామయ్యలూనూ. ఇంకా మసాలా ఆవకాయ. ఎన్ని రకాల మసాలాలు వాడ్తే అన్ని రకాల పేర్లు పెట్టచ్చు. తెలంగాణా లో బాగా వేస్తారట, పులిహోరావకాయ. దాన్లో రెండు రకాలు, నిమ్మకాయ పులహోరొక రకం, చింతపండు పులహోర మరో రకం. నువ్వు పిండి వేస్తే నువ్వులావకాయ. ముక్కలు కొంచం రోట్లో తొక్కి వేస్తే తొక్కుడు పచ్చడీ, ముక్కలు చిన్నవిగా కోసి వేస్తే ముక్కల పచ్చడీ. కొందరు కారంబదులు పచ్చి మిరప కాయలు కూడా వేస్తారట మా అత్త గారు చెప్తారు. ఇక మరి ముక్కలు ఒరుగు చేసి వేస్తే మాగాయ. నూనె తో కాకుండా నీళ్ళతో వేస్తే నీళ్ళావకాయ. ఆ పద్ధతీ ఉందట ఇవాళే విన్నాను. ఇవి కాకుండా ఉసిరావకాయ, దోసావకాయ, కొబ్బరావకాయ. ఇంకా నాకు తెలియనివి ఎన్నెన్ని రకాలున్నాయో ఎన్ని పద్ధతులున్నాయో.

ఒక్క ఆవకాయ లోనే ఎంత వైవిధ్యం ఎంత వైశిష్ట్యం? అసలు వేసవి కాలం వచ్చిందంటే ఇల్లంతా ఆవకాయ ఘాటే ఊరగాయల సంరంభమే. పిల్లలూ, జెల్లలూ, పని మనుషులూ, వచ్చే పోయే అతిధులూ, పొలాల్నించి వచ్చే పాలేళ్ళూ ఈ బండెడు సంసారానికీ సరిపడా అమ్మ సేనాధిపత్యంలో పెద్ద మర చెంబు సైజు నుంచి కిరసనాయిలు డబ్బా సైజు దాకా జాడీలు జాడీలు ఓ పాతిక జాడీలు నిండి పోయేవి ఎన్నెన్ని రకాల ఆవకాయలతోనో. ఇది ప్రతి ఇంటా జరిగే కార్యక్రమం. దాని గురించి మనం గొప్పలు చెప్పుకోము, ప్రతి ఏటా చేసుకుంటామంతే మమూలుగా.

ఆంధ్రులం భోజన ప్రియులం అని గొప్పలు చెప్పుకుంటాము గానీ ఆ భోజనం గురించి కవితలూ కావ్యాలూ వ్రాసుకోలేదు, పోజులూ కొట్టలేదు. అసలు మన సాహిత్యం అంతా వెదికి చూస్తే వంటలమీదా భోజనం మీదా చెప్పుకున్నవి ఏ రెండు మూడు సందర్భాలు మాత్రమో కనిపిస్తాయి. ముక్కు తిమ్మన్న గారు పారిజాతాపహరణం లో కృష్ణుడు 'కలమాన్నం' (మెరిసే తెల్లటి బియ్యపన్నం) తో భోంచేశాడన్నారు. అల్లసాని పెద్దన్న గారు 'మృష్టాన్న భోజనం, రమణీ ప్రియ దూతిక ఇచ్చు కప్పురపు విడెమూ' (కర్పూర తాంబూలం) వగైరా వగైరా లేక పోతే మంచి కవిత్వం రాదన్నారు గానీ ఏ ఏ భక్ష్యాలూ భోజ్యాలూ వేసుకుని ఆ మహత్తర భోజనం చేసేవారో శలవీయలేదు. ఆ చర్చంతా మళ్ళీ మనకి మాయాబజార్ సినిమా దాకా జరగనే జరగ లేదు. కాకపోతే గుత్తి వంకాయ కూరోయి బావా అన్న పాటొకటి. లెక్క పెట్టాలనుకుంటే శ్రీనాధుడి ఆవేదనొకటి, రాజుల సరసనా మంత్రుల బంతినా బంగారు పళ్ళాలలో బ్రహ్మాండంగా భోంచేసేవాణ్ణి ఖర్మ కాలి ఈ రోజుల్లో 'తిలపిష్ఠమున్ మొసవితి విశ్వస్థ వడ్డింపగా' నని (ఓ వెధవావిడ, అంటే పూటకూళ్ళమ్మ అయ్యుంటుంది, చేతినుంచి నువ్వుల పొడి తో భోజనం కానిచ్చానూ అని). ఇంకొకటుందండోయ్, వేదం వెంకటరాయ శాస్త్రి గారు ప్రతాప రుద్రీయం నాటకంలో 'అన్నమైతే నేమిరా మరి సున్నమైతే నేమిరా, అందుచేత పాడు పొట్టకి అన్నమే వేతామురా' అని పాట పాడించారు. చూశారా మనమెంత మొహమాటస్థులమో ఏ విధమైన గొప్పలూ చెప్పుకోకుండా ఎలా ఉంటామో మన భోజనం గురించి!

ఇలా వీరావేశంతో తర్జన భర్జనలు, నాలో నేనే సైనా, చేసుకునేటప్పటికి 'ప్రాణముల్ రావుల్దప్పిన' పరిస్థితైంది చెప్పొద్దూ. ఇక ప్రయోగాలు మానేసి పొద్దున్న తనుడకపెట్టి వెళ్ళినన్నం microwave లో వేడి జేసుకుని ఆవకాయా, నెయ్యీ (ఆవిడుంటే ఇది నిషిద్ధ పదార్థం సుమా), పెరుగూ కలుపుకుని సుష్ఠుగా భోంచేసి నిద్రకుపక్రమించాను.

# మన్మథ నామ సంవత్సర రాశి ఫలాలు

## మేష



ఆదాయం- 14, రాజపూజ్యం- 03, వ్యయం- 14, అవమానం- 06

ఈ సంవత్సరం ఈ రాశి వారికి ఆదాయం బాగుండును. కాని అష్టమశని దోషము వలన వ్యయము అధికంగా ఏర్పడును. ఆశించిన జీవన అభివృద్ధి నెమ్మదిగా పొందుదురు. కొద్దిపాటి ఆటంకములు, వ్యతిరేక వాతావరణం ఏర్పడును. విఘ్నములతో వ్యాపార వ్యవహారాదులు కొనసాగును. అవివాహితుల వివాహ ప్రయత్నాలు జయం పొందును. ఆశించిన ఉద్యోగ లాభములు విఘ్నములతో నెరవేరును.

## వృషభ



ఆదాయం-08, వ్యయం-08, రాజపూజ్యం- 06, అవమానం-06

ఈ సంవత్సరం ధనాదాయం బాగుండును. గత కాలంలో ఏర్పడిన ధన సమస్యలు ఈ సంవత్సరం తొలగును. వ్యాపార,వృత్తి, ఉద్యోగ,జీవనము వార్లకు ధనవృద్ధి జరుగును. నూతన వస్తువులు కొనుట జరుగును. బంగారం మున్నగు విలువైన వాటిని సంపాదించుకొందురు. నిరుద్యోగులకు చక్కటి ఉద్యోగ జీవనాలు ఏర్పడును. నూతన వ్యాపారాదులు ఫలించును. అవివాహితుల వివాహ ప్రయత్నాలు జయం పొందును. నూతన గృహం కోరిక నెరవేరును. సంతానలేమి దంపతుల సంతాన ప్రయత్నాలు సిద్ధించును. ఈ సంవత్సరంలో ఆశించిన జీవన అభివృద్ధిని పొందుదురు.

## మిథున



ఆదాయం- 11, వ్యయం-05, రాజపూజ్యం -02, అవమానం- 02

ఈ సంవత్సరం ఈ రాశి వారికి అత్యంత సంతోష సంఘటనలు ఏర్పడును. ముఖ్యంగా ధనాదాయ పరిస్థితి గతంలో కంటే అధిక సంతోషంగా ఏర్పడును. నూతన పనులు లాభం చేకూర్చును. నూతన వ్యాపార వ్యవహారాదులు జయమగును. విదేశీ విద్య, విదేశీ ఉద్యోగ ప్రయత్నాలు విజయం పొందును. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు జయమగును. సొంత గృహం ప్రయత్నాలు విజయం పొందును. సంతానం మంచి స్థితి లో స్థిరపడతారు. కోర్టు వ్యవహారాదులు అనుకూలమైన తీర్పును కల్గించును. అన్ని విధములా సంతోషములు ఈ సంవత్సరంలో ఏర్పడును.

## కర్కాట



ఆదాయం-05 వ్యయం-05 రాజపూజ్యం- 05, అవమానం-02

ఈ సంవత్సరం ఈ రాశి వారికి అనుకూల ఫలితాలు ఏర్పడును. ప్రతీ ఆలోచన, ప్రతీ పని కలిసివచ్చును. వ్యక్తులు కలసివచ్చుదురు. ఉద్యోగ,వ్యాపార, వృత్తి వార్లకు ప్రోత్సాహం లభించును.ధన వృద్ధి జరుగును. దూరప్రాంతం లేద విదేశీ సంబంధమైన ప్రయాణాలు, వ్యాపార, వ్యవహారాదులు పూర్తి లాభం చేకూర్చును. నూతన గృహం పొందు కోరిక నెరవేరును. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు సఫలం అగును. నూతన వస్తువులు, వాహనం,బంగారం సంపాదించాలనే కోరిక సిద్ధించును. వైవాహిక జీవన సంతోషాలు కొనసాగును. బంధుమిత్రుల అభిమానం,ప్రేమను పొందుదురు.

# రాశి ఫలాలు

## సింహ



ఆదాయం-08, వ్యయం- 14, రాజపూజ్యం -01, అవమానం -05

ఈ రాశి వారికి ఈ సంవత్సరం కొద్దిగా వ్యతిరేకంగా ఉండును. ప్రతీ వ్యవహారం, ప్రతీ అడుగు, సమస్యలతో కొనసాగును. ఆశించిన పూర్తి ఫలితం చేతికి రాదు. ధనం వృద్ధి నెమ్మదిగా జరుగును. ధన వ్యయము అధికం. విద్యార్ధులకు ఆశించిన విద్యతో సమస్యలు, స్థాన చలనం. ధన ఋణములు ఏర్పడు సూచన. స్థిరాస్థి సమస్య. వ్యక్తిగత సుఖ, సంతోషాలు తగ్గును. మానసిక విచారం. అయినవారి వలన సమస్యలు. దైవక్షేత్ర సందర్శన చేస్తారు.

## కన్యా



ఆదాయం-11, వ్యయం-05, రాజపూజ్యం -04, అవమానం-05

ఈ సంవత్సరం ఈ రాశి వారికి సంవత్సర ప్రారంభం నుండి అత్యంత అనుకూలమైన శుభఫలితాలు ప్రాప్తించును. ఉద్యోగ, వ్యాపార, వృత్తి జీవనం వారికి ఈ సంవత్సరం సకల లాభములు ప్రాప్తించును. ప్రతి ఒక్క పని, ప్రతి ఒక్క ఆలోచన అత్యంత లాభమును కల్గించును. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు జయమగును. అవివాహితుల వివాహ ప్రయత్నాలు సఫలమగును. నూతన వాహన ప్రాప్తి. నూతన పరిచయాలు ఏర్పడతాయి. స్థిరాస్థి సంపాదన ప్రాప్తించును. యువ దంపతుల సంతాన కోరిక సిద్ధించును.

## తుల



ఆదాయం-08, వ్యయం-08, రాజపూజ్యం- 07, అవమానం-01

ఈ సంవత్సరం ఈ రాశి వారికి శుభగ్రహ అనుకూలత అధికం. ప్రతీ ఆలోచన, ప్రతీ పని, ప్రతీ అడుగు అతి చక్కటి శుభఫలితాలు కలిగించును. వ్యాపార, ఉద్యోగ, వృత్తి, విద్యార్ధులకు ఆశలు నెరవేరును. ఆశించిన దానికంటే అధికమైన ధనాదాయం ఏర్పడును. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు జయమగును. యువ దంపతుల సంతానం కోరిక సిద్ధించును. కోర్టు వ్యవహారాదులు లో జయం పొందుదురు. ఆరోగ్య సమస్యలు పరిష్కారమగును. మొత్తం మీద ఈ సంవత్సరం అనేక శుభ ఫలితాలను కలిగించును.

## వృశ్చిక



ఆదాయం- 14, వ్యయం-14, రాజపూజ్యం- 03, అవమానం-01

ఈ సంవత్సరం ఈ రాశి వారికి అతి చక్కటి లాభాలు, సంతోషాలు, విజయాలు సంభవించును. ఈ మాసం ప్రారంభం నుండి కాలం అనుకూల గా కొనసాగును. వ్యాపార, ఉద్యోగ, వృత్తి ఆశించిన విజయాలు ప్రాప్తించును. ధనాదాయం బాగుండును. విద్యార్ధులకు ఆశించిన విద్య ప్రాప్తించును. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు నెరవేరును. ఉద్యోగ జీవనంలో ఉన్న వారికి ఆశించిన అభివృద్ధి. గృహంలో సంతోష కార్యములు. నూతన గృహం కోరిక, నూతన వాహనం కోరిక నెరవేరును. ధన నిల్వ పెరుగును.

# రాశి ఫలాలు

## ధను

ఆదాయం- 02, వ్యయం-08, రాజపూజ్యం- 06, అవమానం-01



ఈ రాశి వారికి ఈ సంవత్సరం జులై నెలాకరు వరకు కాలం వ్యతిరేకంగా ఉండు సూచన. ఆశించిన పనిలో నిరాశ. గృహంలో సమస్యలు ఏర్పడును. జులై నెల తదుపరి కాలం మారును. సమస్యలు చక్కబడును. ఉద్యోగ ప్రయత్నములు జయమగును. మనోవాంఛ నెరవేరును. ధనాదాయంలో ఆశించిన మార్పులు. అవివాహితుల వివాహ ప్రయత్నములు జయమగును.

## మకర

ఆదాయం-05, వ్యయం-02, రాజపూజ్యం- 02, అవమానం-04



ఈ సంవత్సరం ఈ రాశి వారికి అనుకూల ఫలితాలు ఏర్పడును. ఉద్యోగ ప్రయత్నాలు విజయం పొందును. సమస్యలు తగ్గును. ధనాదాయం బాగుండును. సంతానం వలన సంతోషం. నూతన వ్యాపారాదులు లాభించును. ఉద్యోగులకు ఆశించిన స్థానం, లాభం పొందుదురు. అవివాహితుల వివాహ ప్రయత్నాలు జయమగును. జులై 15 తదుపరి కాలం కొద్దిగా ప్రతికూలం అగును. అటు తదుపరి కొద్దిగా సమస్యలు,పనులలో ఆటంకములు, ధనఋణములు ఏర్పడును. ఆశించిన స్థాయిలో ధనాదాయం ఏర్పడదు. నూతన వస్తువులు కొనుట, నూతన గృహం పొందుట జరుగును. మొత్తం మీద మిశ్రమ ఫలితాలు జులై 15 తదుపరి ఏర్పడును.

## కుంభ

ఆదాయం-05, వ్యయం-02, రాజపూజ్యం-05, అవమానం-04



ఈ రాశి వారికి ఈ సంవత్సరం అనుకూలమైన కాలం ఏర్పడును. వ్యాపార విస్తరణ, అభివృద్ధి, ఉద్యోగం లో ఆశించిన స్థానం. ధనాదాయం బాగుండును. అవివాహితుల వివాహ ప్రయత్నాలు సిద్ధించును. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు విజయం పొందును. విదేశీ విద్య, వ్యాపారాదుల ప్రయత్నాలు జయం పొందును. నూతన గృహం కోరిక ఈ సంవత్సరం నెరవేరును. గత కాలపు ధన ఋణాలు, ఈ సంవత్సరం తొలగును. నూతన స్నేహాలు, బంధుత్వాలు ఏర్పడును. మొత్తం మీద ఈ సంవత్సరం అన్ని విధములా కలిసివచ్చును.

## మీన

ఆదాయం-02, వ్యయం-08, రాజపూజ్యం -01, అవమానం-07



ఈ రాశి వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు ఏర్పడును. ఈ సంవత్సరం ప్రారంభ మసాల లో కాలం అత్యంత అనుకూలం గా సాగును. జులై 2015 తదుపరి కాలంలో కొద్దిగా ప్రతికూల పరిస్థితి వచ్చును. ధనాదాయం నెల కొక మాదిరిగా ఉండును. ఆకస్మిక అధిక ధనవ్యయములు సంభవించును. జీవన సౌఖ్యాలలో తరచూ మార్పులు. నమ్మిన వ్యక్తుల వలన మోసం. తరచూ పుణ్యక్షేత్ర సందర్శనము వలన గ్రహదోషములు తగ్గుమొహం పట్టును

# ఈ-మెయిల్ పొరపాటు

సేకరణ - వీణ గద్దె

ఒక వ్యక్తి కొత్తగా హోటల్లోకి దిగాడు.రూమ్ లోకి రాగానే కంప్యూటర్ కనిపించింది. భార్యకి ఈ-మెయిల్ పంపించాలనుకున్నాడు. కానీ తొందర్లో చూసుకోకుండా తప్పుడు ఈ-మెయిల్ అడ్రసుకి పంపించేశాడు.

కట్ చేస్తే ఎక్కడో మరో చోట భర్త కోల్పోయిన ఒక స్త్రీ స్మశానం నుంచి అప్పుడే తిరిగి వచ్చింది. కొద్ది సేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత తనకు సంతాప సందేశాలు వచ్చి ఉంటాయేమోనని ఈ-మెయిల్ ఖాతా తెరిచింది. వాటిలో ఒక మెయిల్ చూడగానే కళ్ళు తిరిగి పడిపోయింది.

ఆ శబ్దం వినగానే ఆమె కొడుకు కంప్యూటర్ దగ్గరికి వచ్చి చూశాడు.

**ఆ ఈ-మెయిల్ సారాంశం.**

ప్రియమైన భార్యామణీ!


విషయం:నేను చేరుకున్నాను.

నేను ఇంత తొందరగా మెయిల్ చేస్తున్నందుకు నీకు ఆశ్చర్యంగా ఉండచ్చు. మన ప్రియమైన వాళ్ళకు ఈ-మెయిళ్ళు పంపుకునేందుకు వీలుగా ఇప్పుడిక్కడ కంప్యూటర్లు కూడా పెట్టారోయ్!

ఇప్పుడే చేరుకుని లోపలికి చెక్-ఇన్ అయ్యాను. రేపు నువ్విక్కడికి చేరుకునేందుకు అన్ని ఏర్పాట్లూ చేస్తాను. నీ కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తుంటాను. నీ ప్రయాణం కూడా నా ప్రయాణం లానే సుఖంగా జరగాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ…

**నీ ముద్దుల రేడు - రవి**





LAKSHMI RAM & CHANDRA BHASKARA

JOHN L SCOTT TEAM

Professional Realtors

You all might know Chandra as Mayuri owner & his wife Lakshmi as a full time real estate agent, Now Chandra & Lakshmi as a team working to provide excellent service to all your real estate needs of buying & selling .
5 times winner of Five Star Award in Seattle Magazine (2008-2013)
2013 President's Elite Award from John L Scott !
John L Scott Presidents Gold Awards for 2007, 2011, 2012
We do stage your home to sell quick & call for free estimates !

Chandra Bhaskara : 425 269 7100
Lakshmi Ram : 425 829 4416

CHANDRAB@JOHNLSCOTT.COM
LAKSHMIRAM@JOHNLSCOTT.COM

Apna Bazar

Fresh Produce • Groceries • Chaat • Movies



BELLEVUE

2245, 148th Ave. NE, Bellevue, WA - 98007.
Phone : 425-644-6887, Fax : 425-484-7000
Email : apnabazarbellevue@hotmail.com

BOTHELL

20710, Bothell Everett Highway, Bothell, WA - 98012.
Phone : 425-485-9900, Fax : 425-488-6200
Email : apnabazarbothell@live.com

SAMMAMISH

Sammamish Highlands 516, 228th Ave NE & 8th Street NE
Sammamish WA - 98074 (Near Safeway)
Phone : 425-868-0900 Email : apnabazarsammamish@hotmail.com






సంక్రాంతి సంబరాలు
Sankranthi Sambaralu




సంక్రాంతి




తెలుగు సమితి
TELUGU SAMITHI











# Suveen Vuppala

**Professional Realty Services, Inc.**

Offices & Agents Serving Over 100 Communities Throughout the Northwest

## Helping you find your way home.



### Bellevue : Redmond : Kirkland : Bothell

If you are looking to buy a home in the Eastside or Greater Seattle area, I can help you achieve that dream.
**Successfully closed hundreds of homes, in the Puget Sound area for the last eight years.**
Call or email for special incentives and credits.

### Issaquah : Sammamish : Renton

**Suveen Vuppala** E-mail : suveenv@gmail.com Phone | 425-445-4604